# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 ఆదివారం 15 డిసెంబర్ 2024

Digital Edition




## కేంద్రంపై రాహుల్‌గాంధీ ఫైర్

ప్రజా గొంతుక డెస్క్ లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై రాహుల్‌గాంధీ ఆగ్రహం వ్యక్తంచేశారు.ప్రజలకు తాము అభయముద్ర గురించి చెబుతుంటే..ప్రభుత్వం మాత్రం వారి బొటనవేళ్లను నరుకుతామంటోందని వ్యాఖ్యానించారు. ఏకలవ్యుని బొటనవేలు తీసుకుని ద్రోణుడు అతడిని విలువిద్యకు దూరం చేసినట్లే.. ప్రభుత్వం ప్రజలను అభివృద్ధికి దూరం చేస్తోందనే ఉద్దేశంతో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు.'సైన్యంలోకి అగ్నివీర్ వ్యవస్థను ప్రవేశపెట్టినప్పుడే మీరు దేశ యువత బొటన వేళ్లను నరికేశారు. ఏకంగా 70 పరీక్షల పేపర్ లీకేజీలు జరిగినప్పుడే మీరు దేశ యువత బొటన వేళ్లను తెగగొట్టారు. ఇప్పుడు కూడా మీరు ఢిల్లీ బయట దేశ రైతులపై టియర్ గ్యాస్ ప్రయోగిస్తున్నారు. లాఠీచార్జి చేస్తున్నారు. రైతులు మిమ్మల్ని కనీస మద్దతు ధర కల్పించమని కోరుతున్నారు. తమ పంటకు తగ్గ ధర కావాలని డిమాండ్ చేస్తున్నారు. కానీ మీరు మాత్రం అదానీ, అంబానీలకు లాభాలు కట్టబెట్టి రైతుల బొటన వేళ్లను నరికేశారు' అని రాహుల్ గాంధీ సభలో ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## రేవంత్ తో పెట్టుకుంటే అంతే.!





ప్రజా గొంతుక డెస్క్ ఇండస్ట్రీకి అల్లు అర్జున్ పుష్ప అయితే టాలీవుడ్ కు రేవంత్ రెడ్డి పుష్ప అయిపోయారు. ఎప్పుడు ఏ ట్విస్ట్ ఇస్తారోనని ఇండస్ట్రీ మొత్తం షేక్ అవుతోంది.రేవంత్ ను లైట్ తీసుకున్న సినిమా పెద్దలు ఇప్పుడు భయంతో గజగజలాడిపోతున్నారు. పవరున్నోడితే పెట్టుకుంటో ఏమవుతుందో ఇప్పుడు తెలిసొచ్చింది. మొన్న నాగార్జున%ఔ% నిన్న మోహన్ బాబు%ఔ% నేడు అల్లు అర్జున్.. మరి నెక్స్ట్ ఎవరో%ఔ.!%గౌరవం ఇచ్చి పుచ్చుకోవాలి. రేవంత్ రెడ్డి సీఎం ఆయనకు మినిమం రెస్పెక్ట్ ఇవ్వాలి కదా%ఔ% ఆయనెవరో మాకు తెలియదు అంటే ఇలాగే ఉంటది. ఇదేం సినిమా కాదు పవరున్నోడితో పెట్టుకుని తట్టుకుని నిలబడటానికి. అది రీల్.. ఇది రియల్%ఔ% సినిమాలున్నాయి, మాకు అభిమానులున్నారు మేం అందరిలాంటోళ్లం కాదని విర్రవీగితే ఇలాగే నేలకు దించుతారు. దించుతారేంటి ఆల్ రెడీ దించేశారు%ఔ% వాళ్లు కేజీల్లో అవమానం చేస్తే రేవంత్ రెడ్డి తన పవరేంటో టన్నుల్లో చూపించారు.తగ్గేదేలే అంటే తాటతీస్తా అంటున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అల్లు అర్జున్ ఎపిసోడ్ తో టాలీవుడ్ కు ట్రైలర్ చూపించారు. అట్టుంటది మనతోటి అంటూ వార్నింగ్ ఇచ్చారు. సంధ్య థియేటర్ ఎపిసోడ్ లో అల్లు అర్జున్ అరెస్టయ్యారు. ఆ తర్వాత నాంపల్లి కోర్టు 14రోజుల రిమాండ్ విధించడం వెంటనే చంచల్ గూడకు తరలించడం, ఈ లోపు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడం జరిగిపోయింది. దేవుడు వరమిస్తే సరిపోతుందా పూజారి కూడా ఇవ్వాలికదా%ఔ%! బెయిల్ వచ్చినా అది సరిలేదు ఇది సరిలేదు అంటూ రీల్ పుష్పకు రియల్ జైలు ఎక్స్ పీరియన్స్ చవిచూపించారు. ఓ రాత్రంతా జైల్లోనే ఉంచి ఖైదీ నెంబర్ 7697 కేటాయించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ అల్లు అర్జున్ ను ఒక్కపూట కూడా జైల్లో ఉంచకూడదని ఆయన లాయర్లు భావించినా కుదరలేదు.

## కొత్త రేషన్ కార్డులపై పొన్నం కీలక ప్రకటన !



ప్రజా గొంతుక డెస్క్ కొత్త రేషన్ కార్డులపై మంత్రి పొన్నం కీలక ప్రకటన చేశారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం.. కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నట్లు వెల్లడించారు.గ్రీన్ ఛానెల్ ద్వారా మెస్ ఛార్జీలు చెల్లిస్తామని ప్రకటించారు మంత్రి పొన్నం ప్రభాకర్. సాంఘిక సంక్షేమ పాఠశాల సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ (బాయ్స్) షేక్ పెట్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈసదర్భంగగా గురుకుల పాఠశాలలో కామన్ డైట్ మెనూ ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్..కొత్త డైట్ ప్రారంభం అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్షాన సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా గురుకులాల్లో చదువుతున్న ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీ హాస్టల్ లలో బలమైన ఆహారాన్ని అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారు మంత్రులు ,ఎమ్మెల్యేలు ఈరోజు హాస్టల్ లలో సందర్శిస్తున్నారన్నారు. గురుకులాల్లో చదువుతున్న 8 లక్షల మంది బలమైన ఆహారం అందించాలని నిపుణులైన డాక్టర్ ల సమక్షంలో డైట్ మెనూ ఏర్పాటు చేసుకుంటున్నామని%ఔ% ప్రభుత్వం గురుకులాల్లో తల్లిదండ్రులను భావించి మా భవిష్యత్ మీద అని అభయమిచ్చి ఇక్కడ చేరిన వారికి తెలంగాణ ప్రభుత్వం భరోసా కల్పిస్తున్నామని తెలిపారు.



## మాదిగలకు అన్యాయం జరగనివ్వను

ప్రజా గొంతుక డెస్క్ తమ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లోకాంగ్రెస్ పార్టీ విధానం స్పష్టంగా తెలియజేసినట్లు సీఎం వెల్లడించారు.మాదిగలకు సంబంధించి అనుకూల నిర్ణయం తీసుకుంటామని.. గ్లోబల్ మాదిగ డే-2024 కార్యక్రమంలో సీఎం రేవంత్ తెలిపారు.'ఎన్నికల్లో రాహుల్ గాంధీ ఒక స్పష్టమైన ప్రకటన చేశారు. మాదిగలకు సంబంధించి అనుకూల నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ విధానం స్పష్టంగా తెలియజేసాం. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సుప్రీం కోర్టులో పెండింగ్ లో ఉన్న మాదిగ ఉపకులాల రిజర్వేషన్ల కేసులో బలమైన వాదనలు వినిపించేలా దామోదర రాజనర్సింహ గారి నేతృత్వంలో న్యాయవాదులను నియమించాం. సుప్రీంకోర్టులో తీర్పు దానంతటట అదే రాలేదు.. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో క్రియాశీల పాత్ర పోషించింది.సుప్రీంకోర్టు తీర్పును తూచా తప్పకుండా అమలు చేస్తుందని శాసనసభ వేదికగా మేం స్పష్టంగా ప్రకటించాం. తెలంగాణ సమస్యలా ఈ సమస్య జఠిలం అయింది. కానీ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. మీ వాదనలో బలం ఉంది.. మీకు న్యాయం చేయాలన్న ఆలోచన మా ప్రభుత్వానికి ఉంది.



## వసతి గృహాల్లో కొత్త మెనూ...

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ వసతి గృహాల్లో నేడు కొత్త మెనూ ప్రారంభం కానుంది. పోషకాహారంతో పాటు రుచికరమైన భోజనం అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం మెనూ మార్చింది.విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా కొత్త మెనూ ఈ రోజు నుంచే అమలు చేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. నెలకు రెండు సార్లు లంచ్లో మటన్, నాలుగు సార్లు చికెన్ పెట్టనున్నారు.మిగతా రోజుల్లో అయితే ఉడికించిన కోడి గుడ్లు, ఫ్రైడ్ ఎగ్ పెట్టనున్నారు. వీటితో పాటు కిచిడీ, చపాతీ, ఇడ్లీ, వడ, పూరి, బోండా, పులిహోరతో పాటు రాగిజావ, పాలు వంటివి ఇవ్వనున్నారు. బ్రేక్ సమయాల్లో ఏదైనా పండు ఇవ్వడంతో పాటు పెసర్లు, బటానీలు, మిల్లెట్ బిస్కెట్లు ఇవ్వనున్నారు. ఇలా ఒక్కో వారానికి ఒక్కో మెనూ ఉంటుంది. ఇప్పటి వరకు నెలకు ఆరుసార్లు చికెన్ పెడుతున్నారు. కానీ ఇకపై మటన్ కూడా పెట్టనున్నారు.నిత్యావసరాల సరుకుల ధరలు పెరిగిన విద్యార్థుల డైట్ ఛార్జీలను మాత్రం పెంచడం లేదు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఉన్నతాధికారులతో కమిటీ వేసి కేవలం 15 రోజుల్లోనే నివేదిక తెప్పించుకొని ఛార్జీలు పెంచుతున్నట్లు నిర్ణయం తీసుకుంది. పోషకాహారంతో పాటు, రుచికరమైన భోజనం విద్యార్థులకు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులు, నిపుణులతో సమావేశాలు నిర్వహించి మెనూ ఫిక్స్ చేశారు.



## ఆ కుటుంబానికి అండగా ఉంటాను.

ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్ చంచల్ గూడ జైలు నుంచి విడుదలైన అల్లు అర్జున్ నేరుగా గీతా ఆర్ట్స్ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ పలువురు సినీ ప్రముఖులను కలుసుకున్నారు.అనంతరం తన నివాసానికి చేరుకున్నారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు అల్లు అర్జున్. 'నేను బాగానే ఉన్నాను.. ఆందోళన చెందకండి. నేను చట్టాన్ని గౌరవిస్తాను. నిపోయిన మహిళ కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలియజేస్తున్నాను. చూసేందుకు వెళ్లినప్పుడు అనుకోకుండా ఆ ఘటన జరిగింది. అలా జరగడం దురదృష్టకరం. ఆ కుటుంబానికి నేనెప్పుడు అండగా ఉంటాను. గత 20 ఏళు ్లగా ఆ థియేటర్?కు వెళ్లి నా చూస్తుంటాను. నా లే కాదు మావయ్య లు చూశాను. బాధిత కుటుంబానికి జరిగిన నష్టం పూడ్చలేనిది. అభిమానం, ప్రేమతో నాకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు' అని అన్నారు అల్లు అర్జున్.శనివారం ఉదయం చంచల్ గూడా జైలు నుంచి విడుదలైన వెంటనే గీతా ఆర్ట్స్ కార్యాలయానికి చేరుకున్నారు అల్లు అర్జున్. అక్కడ న్యాయవాదుల బృందం ఆయనతో చర్చలు జరిపింది. దాదాపు 45 నిమిషాలపాటు న్యాయవాది నిరంజన్ రెడ్డితో బన్నీ చర్చించారు. అలాగే తనను కలవడానికి వచ్చిన సినీ ప్రముఖులతో మాట్లాడారు. ఆ తర్వాత గీతా ఆర్ట్స్ నుంచి తన ఇంటికి చేరుకున్నారు బన్నీ.

# ఢిల్లీ పబ్లిక్ స్కూల్ 11వ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రతీ విద్యార్థికి చదువుతో పాటు నైపుణ్యం కూడా ఉండాలని అప్పుడే ఏ రంగంలో అయిన రాణించగలమని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘనపూర్/ ప్రతినిధి



ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాలలోని డిల్లీ పబ్లిక్ స్కూల్ వరంగల్ 11వ వార్షికోత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో మెరుగైన విద్య అందించాలని 10ఏళ్ల క్రితం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ను ప్రారంభించారాని ఈ సందర్బంగా ఢిల్లీ పబ్లిక్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలో అత్యున్నత స్థానాలలో భారతీయులే ఉన్నారని చదువుతో పాటు నైపుణ్యం ఉంటే ఏ రంగంలో అయిన రాణించవచ్చని తెలిపారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75ఏళ్ళు గడిచిన విద్య, వైద్య రంగాలలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రంగాలలో అభివృద్ధి జరగాలంటే పెట్టుబడులు పెట్టాలని ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపులు చేయడం లేదని అన్నారు. నాణ్యమైన విద్య అందుబాటులో లేకపోవడంతో నేడు విద్యను కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. దేశంలో విద్య పరంగా అసమానతలు ఏర్పడడం వల్ల అందరికీ ఒకే రకమైన విద్య అందడం లేదని వెల్లడించారు. ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థి కార్పొరేట్ పాఠశాలలో చదివే విద్యార్థితో పోటీ పడలేక పోతున్నారని నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంలో విఫలం అవుతున్నామని పేర్కొన్నారు. దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని కోరారు. విద్యతోనే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. భవితరాలు ప్రపంచంతో పోటీ పడాలంటే ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్యను అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్గోపాల్ రెడ్డి, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ రాజీ రెడ్డి, వైస్ చైర్మన్ రవి కిరణ్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఇన్నారెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక


ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నూతన జిల్లా కమిటీలను ఎన్నుకున్నారు.సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా గ్యాదే నవీన్, ఉపాధ్యక్షులుగా దాసరి రాము,కార్యదర్శిగా కన్నాల రవి కుమార్,సంయుక్త కార్యదర్శి గా అనుముల సందీప్ కుమార్,మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అలువాల ఉమేష్ చందర్ లను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు.సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నూతన కమిటీ లకు ఎన్నికైన గ్యాదే నవీన్,దాసరి రాము, కన్నల రవికుమార్,అనుముల సందీప్ కుమార్,అలువాల ఉమేష్ చందర్ లు మాట్లాడుతూ మాపై నమ్మకంతో ఇచ్చిన పదవికి సరైన న్యాయం చేస్తూ,సంస్థ నియమనిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతినీ బయటకు తీస్తూ,సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు,విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను చేపడతామని చెప్పారు.అదేవిధంగా మా ఎన్నికకు సహకరించిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి,రాష్ట్ర కమిటీకి,జిల్లా కమిటీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# మూడోస్థానానికి పడిపోయిన 'పుష్ప2

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




సుకుమార్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ప్రతిష్టాత్మక చిత్రం పుష్ప2.అల్లు అర్జున్,రష్మిక హీరో, హీరోయిన్లుగా నటించారు.ఈ సినిమా మొదటి ఆరు రోజుల్లో రూ.1002 కోట్లు సాధించి రికార్డు నెలకొల్పింది.ఇంతవేగంగా ఏ సినిమా కూడా వెయ్యి కోట్లరూపాయలను అందుకోలేదు.బాహుబలి2, కేజీఎఫ్, కల్కి సినిమాల రికార్డులను బద్దలు కొట్టేసింది. తెలుగులోకన్నా హిందీలోనే కలెక్షన్లు ఎక్కువగా వస్తున్నాయి. సినిమా విడుదలైనప్పటికీ సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో నెంబర్ వన్ స్థానంలో నిలుస్తూ వస్తోంది.ట్రెండింగ్ లో నిలిచిన నాగబాబు.ఇటువంటి తరుణంలో నాగబాబును ఏపీ మంత్రివర్గంలోకి తీసుకోబోతున్నారనే వార్త అధికారికంగా ప్రకటించారు. దీంతో నాగబాబుకు సంబంధించిన వార్తలు ట్రెండింగ్ లో నిలిచాయి. నాగబాబు గతంలో తెలుగుదేశం పార్టీని, చంద్రబాబును విమర్శించిన పాత వీడియోలను కొందరు సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. రాజ్యసభకు ఎంపికైనవారు కూడా ట్రెండింగ్ లో నిలిచారు.మొత్తానికి నాగబాబుకు సంబంధించిన వార్త పుష్ప2ను వెనక్కి నెట్టింది.మొదటి స్థానంలో నాగబాబు, రెండోస్థానంలో పుష్ప2 నిలిచాయి.అయితే అనుకోకుండా మంచు మోహన్ బాబు కుటుంబంలో జరుగుతున్న గొడవలపై ప్రజల దృష్టి మళ్లింది.ఎక్కడా విరామం లేకుండా అనేక ట్విస్టులనిస్తూ ఈ వివాదం మలుపులు తిరుగుతూ వస్తోంది. మొదటి నుంచి మోహన్ బాబుకు మనోజ్ తో ఉన్న గొడవలు, రెండో పెళ్లి చేసుకోవడంపై నచ్చకపోవడంలాంటి కారణాలన్నీ కలిపి ఆస్తుల పంపకాల మధ్య తేడా వచ్చినట్లు తెలుస్తోంది.ఈ సంఘటనతో నాగబాబు, పుష్ప2 విషయాలు వెనక్కి వెళ్లిపోయాయి.మోహన్ బాబు గొడవ మొదటి స్థానంలో,నాగబాబు విషయం రెండో స్థానంలో నిలవగా, పుష్ప2 మూడోస్థానంలో నిలిచింది.

# సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గ్యాదే నవీన్ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నూతన వరంగల్ జిల్లా కమిటీలను ఎన్నుకున్నారు.సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా గ్యాదే నవీన్ నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు.సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నూతన వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన గ్యాదే నవీన్... మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇచ్చిన పదవికి సరైన న్యాయం చేస్తూ,సంస్థ నియమనిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతినీ బయటకు తీస్తూ,సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు,విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను చేపడతామని చెప్పారు.అదేవిధంగా నా ఎన్నికకు సహకరించిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి,రాష్ట్ర కమిటీకి,జిల్లా కమిటీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# నాణ్యత ప్రమాణమైన విద్య, పౌష్టిక భోజన సదుపాయం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉద్దేశ్యం

...ఉన్నత ప్రమాణాలతో కార్పొరేటర్ స్థాయి విద్య భోధన అందిస్తున్నాం... ...ప్రతిపక్షాల ఉచ్చులో ఆశ్రమ పాఠశాల సిబ్బంది పాడుకుడదు... ...గతం కంటే నేడు మెరుగైన వసతులు కల్పిస్తున్నాం....విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే నాయిని.

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య బోధన,నాణ్యతపరమైన భోజన సదుపాయాలను ప్రజా ప్రభుత్వం కల్పిస్తుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నేత్రుత్వంలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా కాజీపేట 63వ డివిజన్ బిసి బాలుర వసతి గృహం మరియు హంటర్ రోడ్డులోని మైనారిటీ బాలికల వసతి గృహాలలో రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలలలో పెంచిన 40% ఛార్జిలను అమలును ప్రారంభించారు.ఎమ్మెల్యే ఆశ్రమ పాఠశాలను తనిఖీలు చేశారు,భోజన శాల,తరగతి గదులను పరిశీలించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత వసతి గృహాలలో చదువుకుంటున్న విద్యార్థులకు గత 16 సంవత్సరాల నుండి ఉన్నటువంటి కాస్మెటిక్ చార్జీలను 200% పైగా పెంచడం జరిగిందన్నారు.అన్ని వసతి గృహాలు మరియు గురుకుల విద్య సంస్థలలో ని విద్యార్థిని విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత అవసరాలను అలాగే పేద సామాజిక ఆర్థిక నేపథ్యాల విద్యార్థుల పోషకాహార అవసరాలను తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చాలా ప్రత్యేక దృష్టిని సారించిందాన్నారు.ప్రపంచ స్థాయి విద్యా మరియు పాఠ్యేతర మౌలిక సదుపాయాలను అందించడంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కాంప్లెక్స్ ఏర్పాటు వంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టి విద్యార్థుల అభివృద్ధికై నిబద్ధతను చూపించడం జరిగింది.రాష్ట్రవ్యాప్తంగా ఏకరీతి ఆహార ప్రణాళికను ఏర్పాటు చేయడం మరియు డైట్ తయారీ మరియు సర్వింగ్ మెథడాలజీ యొక్క ప్రమాణీకరణ చేపట్టి తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మారుమూల వసతి గృహాలు మరియు గురుకుల విద్య సంస్థలలో ని విద్యార్థిని విద్యార్థులకు పోషకమైన ఇంకా రుచికరమైన ఆహారాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది ఈ విధమైన నిబద్ధత భారతదేశంలోనే మొదటిది మరియు ప్రపంచంలోని ఏ దేశంలోనూ ఈ విధమైన కార్యాచరణ చేపట్టడం జరగలేదని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు.స్టోర్జ్ లేఅవుట్ కిచెన్ ఫ్లోర్ మేనేజ్ మెంట్ ప్రొవిజన్ ప్రొక్యూర్మెంట్ మరియు డిస్ట్రిబ్యూషన్తో పాటు డైనింగ్ ఏరియా మేనేజ్మెంట్ మరియు ఫుడ్ సర్వింగ్ ప్రాక్టీస్ ల ప్రమాణీకరణ వంటివి ఆహార సరఫరా నాణ్యతను నిర్ధారిస్తుంది ఆహారంలో ఎలాంటి కలుషితం కాకుండా మరియు ఫుడ్ పాయిజనింగ్ వంటివి జరగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగింది.తదుపరి నెలల్లో ప్రణాళికాబద్ధమైన నిరంతర శిక్షణ మరియు పర్యవేక్షణ జరుగుతుందని అన్నారు.అనంతరం మైనారిటీ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికారులు,విద్యార్థులు,వారి తల్లితండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# గురుస్వామిఆశీర్వాదంతీసుకున్నఅడుప మహేష్ .1350 కి.మీ.నడచిశబరికిచేరుకున్న పెనుకుల

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఏనుమాముల గ్రామానికి చెందిన గురుస్వామి పెనుకుల సాంబశివరాజు (సాంబయ్య)ను శనివారం ఎన్టీఆర్ నగర్ గ్రామానికి చెందిన టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ తన కుమారుడు అడుప రాహుల్ తో కలిసి గురుస్వామిని కలుసుకొని ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా అడుప మహేష్ మాట్లాడుతూ ఏనుమాముల గ్రామానికి చెందిన గురుస్వామి(పెనుకుల సాంబశివరాజు)నవంబర్ 2న వరంగల్ నుండి 1350 కిలోమీటర్లు 37 రోజులపాటు మహాపాదయాత్రగా హైదరాబాదుకు చెందిన మరో 185 అయ్యప్ప స్వాములతో కలిసి నడక మార్గాన తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్,కర్ణాటక,తమిళనాడు రాష్ట్రాల మీదుగా డిసెంబర్ 8న కేరళలోని శబరి అయ్యప్ప స్వామి సన్నిధానానికి చేరుకొని దర్శించుకోవడం జరిగిందన్నారు.సాంబశివరాజు గురుస్వామి ఇప్పటికీ 20 సార్లు అయ్యప్ప మాలదరణ ధరించడం జరిగిందన్నారు.యాత్ర పూర్తి చేసుకుని ఇటీవల ఏనుమాములకు చేరుకున్న సాంబశివరాజు గురు స్వామిని తన కుమారుడు అడుప రాహుల్ తో కలిసి ఆశీర్వాదం తీసుకున్నట్లు తెలిపారు.

# ఇందిరమ్మ నమూనా ఇళ్లకు ముగ్గు పోసి మరియు కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66వ డివిజన్ హాసన్పర్తి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇంటి స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని నిరుపేదల కోసం ఇందిరమ్మ నమూనా ఇల్లు కోసం ముగ్గు పోసే కార్యక్రమంలో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మరియు హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సత్య శారదా దేవి...హాసన్ పర్తి మండల పరిధిలోని కళ్యాణ లక్ష్మి, షాదిముభారక్ మంది లబ్బిదారులకు సుమారు 15 లక్షల 1740 రూపాయల విలువ గల చెక్కులను హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శ్రీమతి సత్య శారదా దేవితో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గత ఎన్నికలలో భాగంగా నిరుపేదల పక్క ఇల్లు మరియు ఇంటి స్థలం ఉన్న వారికి ఇల్లు కట్టిస్తామన్న మాట ప్రకారం ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసి అభ్యర్థులను ఎంపిక చేసి దశలవారీగా మొదట ఇంటి స్థలం ఉన్న వాళ్ళందరికీ కట్టిస్తూ బీసీల అందరికీ 5 లక్షలు మరియు ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు 6 లక్షల రూపాయలు ఇస్తుందన్నారు.ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రైతుల కోసం ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసిన గొప్ప ప్రభుత్వం మన తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్నారు.మహిళల అభివృద్ధి కోసం 500 కే గ్యాస్ సిలిండర్ మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి వారిని కోటీశ్వరులుగా చూడాలని గౌరవ ముఖ్యమంత్రి గారు గొప్ప ఆశయంతో ముందుకు వెళ్తున్నారు అన్నారు.ఎవరు అధైర్య పడొద్దు ప్రతిపక్షాల మాటలు నమ్మి అపోహలకు మరియు ఎవరికి ఒక రూపాయి కూడ ఇవ్వదని ఎవరైనా డబ్బుల అడిగిన నా డయల్ యువర్ ఎమ్మెల్యే నెంబర్ 8096107107 కి ఫిర్యాదు చేయవచ్చున్నారు.దశలవారీకా ఒకరి తరువాత ఒకరికి నిరుపేదలందరికీ ఇల్లు ఇచ్చే విధంగా నేను కృషి చేస్తానని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు ఎమ్మార్వో ఎంపీడీవో అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు...

# ప్రభుత్వ గురుకుల పాఠశాలలపై సీఎం రేవంత్ రెడ్డి ఫోకస్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



తెలంగాణ రాష్ట్రంలోని సంక్షేమ వసతి గృహాల్లో ఫుడ్ పాయిజన్ కేసులు ఆహార నాణ్యత పై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో రాష్ట్ర జిల్లాల వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించనున్నారు.నేరుగా సమస్యలు తెలుసుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి,రంగంలోకి దిగనున్నారు. మంత్రులతో సహా ఐపీఎస్ అధికారు లంతా హాస్టల్ బాట పట్టనున్నారు.ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి,రేపు సంక్షేమ హాస్టల్లో తనిఖీలు నిర్వహించను న్నారు.ఈ సందర్భంగా విద్యార్థులతో సీఎం ముచ్చటించి వారి కోసం వండిన భోజనాన్ని ముందుగా రుచి చూడను న్నారు.రంగారెడ్డి, హైదరాబాద్, వికారాబాద్ జిల్లాల్లోని ఏదో ఒక హాస్టల్‌ను ఆయన ఆకస్మికంగా సందర్శించి పరిస్థితిని నేరుగా సమీక్షిం చనున్నారు. సీఎం సహా సంక్షేమ హాస్టళ్లలో మంత్రు లు,ఐఏఎస్ అధికారులు వివిధ సంక్షేమ గురుకుల హాస్టళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించనున్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 14 నర్సంపేట



ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలిప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు.నర్సంపేట నియోజకవర్గానికి చెందిన 272 మంది నూతనంగా వివాహం చేసుకున్న వారి తల్లిదండ్రులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నర్సంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో నర్సంపేటఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారుఈ కార్యక్రమంలో ఆర్డీవో, చైర్మన్లు,ఆరు మండలాల తహసీల్దార్లు,ప్రజా ప్రతినిధులు,నాయకులు, పాల్గొన్నారు.

# నూతన కేప్ ను ప్రారంభించిన పీసీసీ సభ్యులు పెండెం రామానంద్

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 14 నర్సంపేట



నర్సంపేట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పున్నం రాజు, సాంబరాతి సుమన్, దేశి సందీప్, లు నర్సంపేట పట్టణంలో ద్వారకపేట్ రోడ్డు యూనియన్ బ్యాంక్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసుకున్న గరుడ కేప్ ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొంకిస మదన్ కుమార్ గౌడ్, ఓబీసి జిల్లా ఉపాధ్యక్షులు మేరుగు సాంబయ్య, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శులు బిట్ల మనోహర్, జన్ను మురళి,సంగెపు తేజ, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రప్రకాష్ ను సత్కరించిన కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట డిసెంబర్ 14



హనుమకొండ జిల్లా శాయంపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్ తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ మెంబర్ గా నియమించబడడంతో శనివారం ఆయన స్వగృహంలో చంద్ర ప్రకాష్ ను కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, నాయకులు చిందం రవి, బాసాని మార్కండేయ, రంగు బాబు పాల్గొన్నారు.

# 19న జరిగే రఘునాదపాలెం మండల కమిటీ సమావేశం జయప్రదం చేయండి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

మంచుకొండ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు అన్ని రంగాల్లో తీవ్ర అన్యాయం చేస్తుందని ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా రఘునాదపాలెం మండల అధ్యక్షులు మంద గోపాల్ రావు మాదిగ తీవ్ర విమర్శలు చేశారు. డిసెంబర్ 19 జరగబోయే రఘునాదపాలెం మండల కమిటీ సమావేశం విజయవంతం చేయాలని కోరుతూ ఈరోజు ఉదయం మంచుకొండ గ్రామంలో జరిగిన సమావేశంలో మంద గోపాల్ రావు మాదిగ ముఖ్య అతిథిగా హాజరై కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేస్తుందని విద్య ఉద్యోగాల నియామకాల్లో మాదిగ జాతికి తీరని అన్యాయం చేస్తున్న క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని భవిష్యత్తు ఉద్యమాల నిర్మాణం కోసం మాదిగ జాతి ఏంకకావాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో మండల కమిటీల నిర్మాణం చేయాలని ఇచ్చిన పిలుపు మేరకు మంచుకొండ గ్రామంలో మండల కమిటీ సమావేశం జరిగిందన్నారు. డిసెంబర్ 19వ తేదీన రఘునాథపాలెం గ్రామంలో మండల కమిటీ సమావేశం నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. ప్రతి మాదిగ పల్లెల్లో ఎమ్మార్పీఎస్ నాయకులు మాదిగ సోదరులు ఈ సమావేశానికి హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు మంద ప్రభాకర్ మాదిగ,పెనుగూరు నాగేశ్వరావు మాదిగ,అన్న పోగు పుల్లయ్య మాదిగ,బొడ్డు వెంకన్న మాదిగ, పెనుగూరు సురేష్ మాదిగ, మిట్టగాపల సుధాకర్ మాదిగ,నారపాటి రామారావు మాదిగ,పెనుగూరి రామారావు మాదిగ,మెట్టపల్లి నారాయణ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ తో బాధపడుతున్న బాధితులను పరామర్శించిన మాజీమంత్రులు ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 14 చిక్కిరి.శ్రీకాంత్



వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ తో అనారోగ్యం పాలై నిమ్స్ ఎమర్జెన్సీలో చికిత్స పొందుతున్న విద్యార్థిని లీలావతిని పరమార్శిస్తున్న మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదన చారి, మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి

# ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన వెజ్ బోర్డ్ అడ్వైజరి సభ్యులు బాసని చంద్ర ప్రకాష్



ప్రజా గొంతుక ప్రతినిధి :శాయంపేట డిసెంబర్ 14

హన్మకొండ జిల్లా శాయంపేట మండలంలో తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ మెంబర్గా నియామకమైన మాజీ ఎంపీపీ బాసని చంద్రప్రకాష్ భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. తన నియామకానికి సహకరించినందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కందగట్ల రవి,మాజీ ఎంపిటిసి కొమ్ముల భాస్కర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాదు నాగరాజు, నాయకులు బాసాని లక్ష్మీనారాయణ, మారపల్లి పీటర్, సింగరికొండ రమేష్ గుప్తా పాల్గొన్నారు.

# నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన జక్కుల పరమేష్

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట డిసెంబర్ 14




హన్మకొండ జిల్లా శాయంపేట మండలంలో నూతన ఎస్ఐ గా శనివారం జక్కుల పరమేష్ బాధ్యతలు స్వీకరించారు ఈయన ఇంతకుముందు ఆత్మకూర్ మండల ఎస్సై గా విధులు నిర్వహించారు శాయంపేట ఎస్ఐ ప్రమోద్ కుమార్ కు సిసిఎస్ బదిలీ కావడంతో పరమేష్ శాయంపేటకు బదిలీపై వచ్చారు ఈ సందర్భంగా నూతన ఎస్సై పరమేశ్వర్ మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులకు సమన్వయం అందిస్తానని తెలిపారు. సమస్యలు పరిష్కరిస్తూ మండలంలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా కృషి చేస్తానని,అదేవిధంగా మండలంలోని ప్రజలందరూ పోలీసు వారికి సహకరించాలని,చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

# గురుకులాల్లో నాణ్యమైన భోజనంతో పాటు విద్య: డిఎస్ఓ వెంకటేశ్వర్లు.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

గురుకులాల్లో నాణ్యమైన భోజనంతో పాటు విద్య లభిస్తుందనిమండల ప్రత్యేక అధికారి,డి.ఎస్.ఓ వెంకటేశ్వర్లు అన్నారు.శనివారం మండలంలోని పిట్టలగూడెం గ్రామంలో గల మైనార్టీ గురుకుల కళాశాలలో నూతన కామన్ డైట్ మెనూను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పెరిగిన ధరల అనుగుణంగా ప్రభుత్వం 40% డైట్ చార్జీలు పెంచిందని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాకారం చేసుకునేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మహమ్మద్ ఫారుక్, ఏ ఎస్ రాజశేఖర్, డీటీలు ఫరీద్, దీపక్, ఆర్ఐసిఎస్ రావుల సైదులు గౌడ్, పంచాయతీ కార్యదర్శి జగదీష్ పాల్గొన్నారు.



# అఖండ హరినామ సప్తాహ లో పాల్గొన్న శ్రీరాములు అందెల

ప్రతి ఒక్కరూ భక్తి మార్గాన నడవాలి - శ్రీరాములు అందెల

ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 14 చిక్కిరి.శ్రీకాంత్



మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీ శ్రీరామ్ కాలనీలోని శ్రీకృష్ణ ఆలయ ప్రాంగణంలో మరాఠా మరియు లింగాయత్ సమాజ్ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్నటువంటి అఖండ హరినామ సాప్తహ మహోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై శ్రీకృష్ణ మరియు దత్తాత్రేయ స్వామి ఆలయంలో స్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా సామూహిక భగవద్గీత పారాయణంతో, సంకీర్తనలతో మారుమోగింది. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా భక్తి మార్గాన నడవాలని, శ్రీకృష్ణ భగవానుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ శ్రీధర్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు శాంత్ కుమార్, సంతోష్, బోడ హరికృష్ణ, నాగార్జున, సుమిత్ బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు

# మృతి చెందిన కుటుంబానికి డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి5000/- రూ. ఆర్థిక సహాయం




ప్రజా గొంతుక పెబ్బేరు

పెబ్బేరు మండలం తిప్పాయిపల్లి గ్రామంలో గంగారం ఆంజనేయులు మరణించిన సంగతి గ్రామ అధ్యక్షులు ఎల్ల స్వామి నాయుడు ద్వారా తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గం, యువ నాయకులు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి వారి కుటుంబాలకు దహన సంస్కారాల, ఖర్చుల నిమిత్తం. 5000/- రూ వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. సహకారం అందించిన గ్రామ అధ్యక్షులు ఎల్ల స్వామి నాయుడు, సింగల్ విండో మాజీ డైరెక్టర్కొండారెడ్డి,యువ నాయకులు, నవీన్ కుమార్ గౌడ్, %ంఎ% సాయిలు, శివ రాములు, నరసింహ, కురుమూర్తి, ఎద్దుల ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, సాగర్, రాంబాబు తెలుగు మన్యం, జిక్కి ఆంజనేయులు, ఎద్దుల రాజు, ఎండి షాపి, మిట్టు, ఎస్సి విచ్చన్న ఫోటోగ్రాఫర్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## సంగెం మండల కేంద్రంలోని గురుకుల ఎస్టీ బాయ్స్ హాస్టల్ పిల్లలతో కలిసి భోజనం చేసిన వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



గురుకుల విద్యాలయాలు,సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు డైట్ అండ్ కాస్మోటిక్స్ పైన చార్జిలు పెంచిన సందర్భంగా సంగెం మండల కేంద్రంలోని గురుకుల ఎస్టీ బాయ్స్ హాస్టల్ లో పిల్లలు తల్లితండ్రుల సమావేశంలో అధికారికంగా పాల్గొన్న కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా)ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి.అనంతరం పాఠశాల ఆవరణంలోని వంట గది,బాత్ రూములు,పిల్లల కోసం చేస్తున్న వంటలను పరిశీలించారు.విద్యార్థులకు వడ్డించనున్న అన్నం, కూరలను పరిశీలించి నాణ్యత లోపం లేకుండా చూసుకోవాలని,ఆహార పదార్థాల్లో నాణ్యత లోటు ఉంటే చర్యలు తప్పవన్నారు.పిల్లలు మరియు వారి తల్లి తండ్రులతో కలిసి భోజనం చేశారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ బోధన ఎలా ఉందని,ఎలాంటి ఆహారం అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.పేరెంట్స్ మీటింగ్ నిర్వహిస్తున్నారా అని ఆరా తీశారు.పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే ప్రిన్సిపాల్,కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని,ప్రభుత్వం డైట్ అండ్ కాస్మోటిక్ చార్జీలను పెంచిందని,విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు,విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు.ఉపాధ్యాయులు పిల్లలకు ధైర్యం ఇచ్చి ఏమైనా సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు.భవిష్యత్తులో గ్రీన్ ఛానల్ ద్వారా మెస్ చార్జీలు చెల్లిస్తామన్నారు.విద్యార్థులకు బట్టలు,పుస్తకాలు అన్ని రకమైన కిట్లు అందిస్తున్నామని, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ గురుకులాల్లో మెరుగైన సౌకర్యాలు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,రానున్న పబ్లిక్ పరీక్షల్లో విధ్యార్థుల నుండి మంచి రిజల్ట్స్ సాధించేలా ప్లాన్ చేయాలని,పిల్లలకు మంచి ఆహారం,వసతి సదుపాయాలు కల్పించాలని,అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో,ఎంపిడివో, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మంచు మోహన్ బాబు వీలునామా లీక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



ప్రస్తుతం ఏ నోట విన్న మంచు ఫ్యామిలీ గొడవలే వినిపిస్తుంది.తాజాగా మంచు మోహన్ బాబు వీలునామా బిగ్ టీవీ కి తెలిసింది. ఆ విలునామా ప్రకారం ఎవరి పేరు మీద ఎంత ఆస్తులు ఉన్నాయో ఒక్కసారి తెలుసుకుందాం.మంచు మోహన్ బాబు ఇంట గొడవలతో ఆ ఫ్యామిలీ ఇన్ని రోజులు కాపాడుకుంటూ వచ్చిన పరువు మొత్తం పోయిందని చెప్పాలి. మంచు మనోజ్ తండ్రి పై కేసు పెట్టడం, మోహన్ బాబు కూడా అతనిపై రివర్స్ లో కేసు పెట్టడం, ఆ మనోజ్ ని ఇంటి నుండి మోహన్ బాబు గెంటేయడం, మనోజ్ ఇంటి గేట్లను బద్దలు కొట్టుకొని లోపలకు వెళ్లడం, ఇవన్నీ కెమెరాలతో చిత్రీకరిస్తున్న మీడియా పై మోహన్ బాబు దాడి చేయడం, ఆ తర్వాత ఆయన మనోజ్ గురించి సంచలన ఆడియో ని రికార్డు చేసి మీడియా కి వదలడం, మనోజ్ దానిపై మీడియా తో స్పందిస్తూ, సాయంత్రం ప్రెస్ మీట్ పెడతానని, ఆధారాలతో సహా నిజానిజాలు తెలిసేలా చేస్తానని చెప్పడం, ఆ తర్వాత ఆయన ప్రెస్ మీట్ ని రద్దు చేసుకోవడం, ఇలా ఎన్నో మలుపులతో ఈ వివాదం గత మూడు రోజులుగా ట్రెండింగ్ లో ఉంది. ఇలాంటి సమయంలో మోహన్ బాబు తన పిల్లలకు రాసిన వీలునామా ఒకటి లీకైంది.అందులో ఏముందంటే.. మంచు లక్ష్మికి ఫిలిం నగర్ లోని ఇంటిని రాసిచ్చాడు. దాంతో పాటుగా కొన్ని ఆస్తులు ఇచ్చినట్లు తెలుస్తుంది. అలాగే మంచు మనోజ్ కు హైదరాబాద్ శివార్లలో ఒక ఇంటిని రాసి ఇచ్చాడు. ఇక మంచు విష్ణుకు తిరుపతిలోని శ్రీ విద్యానికేతన్ విద్యాసంస్థలతో పాటుగా శ్రీలక్ష్మి ప్రసన్న పిక్చర్స్ పాటుగా ఆస్తులు రాసి ఇచ్చారు.ఇక ఇప్పుడు గొడవ జరుగుతున్న జల్లిపల్లి ఫామ్ హౌస్ మోహన్ బాబు పేరు మీద ఉంది.అలాగే సొంత ఊరిలో ఇల్లు,వ్యవసాయ భూములు ఉన్నాయి.తిరుపతిలో భూములు ఫ్లాట్లు ఉన్నాయి.ఇక హైదరాబాద్ లో పలు ప్రాంతాల్లో ఇల్లులు ఉన్నాయని తెలుస్తుంది.

## ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తున్న ఐదు గ్యారంటీలను మాత్రమే అమలు చేయండి

బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట డిసెంబర్ 14



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో ధర్మసమాజ్ పార్టీ చేపట్టిన రిలే నిరాహార దీక్షకు బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ వివిధ సంఘాల నాయకులు దీక్షకు మద్దతు తెలిపిమాట్లాడడం జరిగింది ఈ సందర్భంగా బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రజలకు మాయ మాటలు చెప్పి ఆరు గ్యారెంటీలను అమలు చేస్తానని అధికారం చేపట్టి సంవత్సర కాలం గడుస్తున్నా ఇప్పటివరకు ఏ ఒక్క గ్యారెంటీ నీ కూడా అమలు చేయలేదని కేవలం ఉచిత బస్సు ప్రయాణం పేద మధ్య తరగతి ప్రజలకు పూర్తిగా సద్వినియోగం అవడం లేదానీ కేవలం మహిళ ఉపాధ్యాయులు ఉద్యోగులు లకు మాత్రమే ఉచిత బస్ సౌకర్యం అమలు అవుతుందని మీరు ఇస్తానన్న ఆరు గ్యారెంటీల పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలము అయిందని ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తున్న ఐదు గ్యారంటీలు ఉచిత విద్య వైద్యం పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఒక ఎకరం వ్యవసాయ భూమి ఉపాధి అవకాశం కల్పించి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల అమరేందర్ మస్కే మధు బిసి సంఘం నేత దామర కొండ కొమరయ్య ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అరికిళ్ల దేవయ్య, బహుజన సంఘం అధ్యక్షులు మగ్గం సుమన్, టిఆర్ఎస్వి జిల్లా కార్యదర్శి అరకిల్ల వెంకట్, మైలారం గ్రామం మాజీ సర్పంచ్ అరికిల్ల వీరయ్య ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఎం జన జాతర బహిరంగ సభను జయప్రదం చేయండి

డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు బోదాసు నరేష్ ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభలు చౌటుప్పల్ లో డిసెంబర్ 15 16 17 తేదీల్లో నిర్వహించడం జరుగుతుంది.15వ తేదీలో చౌటుప్పల్ బస్టాండ్ ఆవరణలో బహిరంగ సభ జరుగుతుంది 16 17 తేదీలో ఎస్ఎం రెడ్డి ఫంక్షన్ హాల్ లో ప్రతినిధుల సభ నిర్వహించడం జరుగుతుంది. ఈ సభ ప్రజా సమస్యలపై నిరుద్యోగులపై రైతు సమస్యలపై జరుగుతుంది రానున్న రోజులలో ఒక గొప్ప కార్యచరణ తీసుకొని ప్రజలందరూ కలుపుకొని ముందుకు వెళు తుందని గ్రామాల్లో రానున్న రోజుల్లో మండలాల్లో ఎర్రమయం చేస్తామని తెలిపారు ఈ సభకు భారీ ఎత్తున నిరుద్యోగులు రైతులు మహిళలు అందరూ హాజరై ఈ సభను విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## తాటి తిరుపతయ్యకు నివాళులు అర్పించిన నిమ్మల రాంబాబు

ప్రజా గొంతుక డిసెంబర్ 14 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



ములకలపల్లి మండలం సీతారాంపురం పంచాయతీ పరిధిలోని ధర్మన్న నగర్ గ్రామంలో శుక్రవారం రాత్రి సమయంలో అనారోగ్యంతో మరణించిన కమ్యూనిస్టు పార్టీ మాజీ నాయకుడు తాటి తిరుపతయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన సిపిఐ పార్టీ నాయకులు నిమ్మల రాంబాబు.ఈ సందర్భంగా నాయకులు నిమ్మల రాంబాబు మాట్లాడుతూ.చిన్న వయసు నుండి సిపిఐ ఎంఎల్ ప్రజాప్రంథా పార్టీలో ఎక్కువ కాలం పని చేసి,చివరి దశలో న్యూ డెమోక్రసీ చంద్రన్న వర్గం,పోటు సూర్యం వర్గం,సిపిఐ,సిపిఎం పార్టీలలో పనిచేశాడని.కాంగ్రెస్,తెలుగుదేశం,బి ఆర్ ఎస్ పార్టీలకు కూడా సుపరిచితుడేనని.రాజకీయాల్లో తన శక్తి మేర పనిచేసి వృద్ధాప్యంలో ఇంటి వద్ద ఉంటూ నిన్న రాత్రి అనారోగ్యంతో మరణించాడని.ధర్మ నగర్ గ్రామాన్ని నిర్మించి 50 ఆదివాసి పేద కుటుంబాలకు నివాసాలు ఏర్పరచుకునేందుకు,వారి జీవన పోషణ కు పోడు భూములు కొట్టించడంలో ప్రధాన పాత్ర పోషించాడని.ఆ క్రమంలో కొన్ని కేసులు,ఫారెస్టు దాడులు కూడా ఎదుర్కొన్నాడని చివరి శ్వాస విడిచే నాటికి కనీసం తనకు పక్కా ఇల్లు కూడా లేకపోవడం,ఇంట్లో నిత్యవసరాలైన కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం చాలా బాధాకరమని.ఆయన మరణం అందరికీ బాధ కలిగించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్- మాస్ లైన్ పార్టీ నాయకులు రాయబారపు వెంకటేశ్వర్లు,తాటి నాగరాజు,ఈసం అశోక్,బాలరాజు,తాటి తిరుపతయ్య కుమారులు తాటి ప్రసాద్,రవి,బాబు పాల్గొన్నారు.

## చదువుల మీద ఏకాగ్రత పెట్టాలి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



ప్రస్తుత ప్రభుత్వం చారిత్రాత్మకంగా చేపట్టిన లాంచింగ్ అఫ్ ఫుడ్ మరియు కాస్మోటిక్ చార్జీలు కార్యక్రమం బంగారుగడ్డలోని బాలికల పాఠశాల మరియు కళాశాలలో ఎంతో వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోలు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరియు శుభం ప్రకాష్ ఐపీఎస్ అర్జెంట్ కమాండర్ హాజరయ్యారు రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మంచి ఆహారంతోనే ప్రభుత్వం పెరుగుతుందని మరియు చదువుల మీద శ్రద్ధ ఏకాగ్రత పెట్టగలరని తెలిపారు శుభం ప్రకాష్ మాట్లాడుతూ కృషి పట్టుదలతో దేనినైనా సాధించగలరని పేర్కొన్నారు సంబంధించిన ఫ్లెక్సీని మరియు హ్యాండ్బుక్ ని ఆవిష్కరించారు ముఖ్యంగా పిల్లల యొక్క తల్లిదండ్రులను ఆహ్వానించి కొత్త మెనూలో ఈరోజు ఉన్నటువంటి వంటలను వండించి వడ్డించడం జరిగినది ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## అఖిలభారత దళిత హక్కుల ఉద్యమం జాతీయ 2 వ మహాసభలను జయప్రదం చేయండి

వాల్ పోస్టర్లు విడుదల చేసిన నాయకులు ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలో







శనివారం అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం జాతీయ రెండో మహాసభ పోస్టర్లను ఆవిష్కరించినారు అనంతరం డిహెచ్పిఎస్ జిల్లా నిర్మాణ బాధ్యులు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు పూర్తి చేసుకున్న దళిత వర్గాల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు నేటికీ దళితుల దరిచేరడం లేదు తరతరాలుగా అణిచివేత అంటరానితనం వివక్షత దోపిడీ పీడనాల కింద నలిగిపోతున్న అట్టడుగు వర్గాలైన దళితుల అభివృద్ధి లక్ష్యంగా దేశవ్యాప్తంగా దళిత సామాజిక న్యాయం కోసం విద్య వైద్య వ్యాపారాన్ని రద్దు చేయాలని ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం దళితుల వాట కోసం సమర శంఖం పూరించడానికి దళితులను ఆర్థిక రాజకీయ సామాజిక హక్కుల పరిరక్షణ సామాజిక న్యాయం కొరకు కుల వివక్షత కుల నిర్మూలన కొరకు ఎస్సీ సబ్ ప్లాన్ దేశవ్యాప్తంగా అమలు చేయాలని సబ్ ప్లాన్ నిధులు నిధులు దారి మళ్లించకుండా స్వయం ఉపాధి పథకాలు అమలు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహించుటకు భవిష్యత్తు కార్యాచరణ ను రూపొందించుకొని దేశవ్యాప్తంగా నిర్మాణ ప్రతిష్టను పెంపొందించుకోవడానికి 2025 జనవరి 5 6 7 తేదీలలో హైదరాబాద్ నగరంలో అఖిలభారత దళిత హక్కుల ఉద్యమం ( ఏఐడిఆర్ఎం) 2వ జాతీయ మహాసభలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చినారు ఈకార్యక్రమంలో డి ఆర్ శ్రీధర్ డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు,దేవి పోచన్న జిల్లా కార్యదర్శి , సిపిఐ మండల కార్యదర్శి , శాలిగాం సంతోష్ సిపిఐ మండల సహాయ కార్యదర్శి, బొలిశెట్టి సత్యనారాయణ నాయకులు బొంతల లక్ష్మీనారాయణ, మొగిలి లక్ష్మణ్, లింగాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

## ఫుడ్ పాయిజన్ తో 15 మంది ఆస్పత్రి పాలు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

లీలావతి విద్యార్థిని పరిస్థితి విషమించిందని నిమ్స్ కు తరలించారు విద్యారంగంలో ప్రభుత్వం వైఫల్యం అయింది సబితా ఇంద్రరెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 14 చిక్కిరి శ్రీకాంత్



ఈ నెల 10వ తేదీన తాండూరు గిరిజన బాలికల హాస్టల్ లో ఫుడ్ పాయిజన్ జరిగి 15 మంది విద్యార్థినులు ఆసుపత్రి పాలైన ఘటనలో పిల్లలను ఆసుపత్రిలో చేరిస్తే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం బయటపడుతుందని భయపడి హాస్టల్ లోనే ఉంచి వైద్య సేవలు అందించటంతో ఎనిమిదో తరగతి చదువుతున్న లీలావతి అనే విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి విషమించింది, ధీంతో ఆమెని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు.విషయం తెలుసుకుని లీలావతిని మాజీ మంత్రిలు, ఎమ్మెల్యే హరీష్ రావు, సబితా ఇంద్ర రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన చారి, ఎమ్మెల్యే సునీత లక్ష్మరెడ్డి తో కలిసి పరామర్శించిన వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

# గురుకులాల వసతి గృహాల్లో మెస్ ఛార్జీల పెంపు పట్ల హర్షం వ్యక్తం చేసిన

ఎన్ ఎస్ యు ఐ సూర్యాపేట అసెంబ్లీ అధ్యక్షుడు బంధవిషు? నాని
ప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్14) సూర్యాపేట:



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాల వసతి గృహాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ని కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులు నాణ్యమైన పౌష్టికాహారంతో కూడిన మెస్, నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతోనే దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రం లో40శాతం, కాస్మోటిక్,డైట్, మెస్ చార్జీల పెంపు పట్ల హర్ష వ్యక్తం చేస్తున్నట్లు ఎన్ ఎస్ యు ఐ సూర్యాపేట అసెంబ్లీ అధ్యక్షుడు బంధం విషు? నాని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అన్నింటిని అమలుపరిచేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కట్టుబడి ఉందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పేద మధ్యతరగతి విద్యార్థిని, విద్యార్థులు వేలాదిమంది గురుకులాల్లో విద్యను అభ్యసిస్తున్నారని భవిష్యత్తులో ఉన్నత విద్యను, ఉన్నత శిఖరాల ను అధిరోహించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ మెస్ చార్జీలు ను పెంచిందని పేర్కొన్నారు. గత బిఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టని మెస్ చార్జీల పెంపును ప్రభుత్వం చేపట్టడం హర్షణీయమని తెలిపారు.



# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం ప్రజా పాలనలో భాగంగా నర్సంపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవ రెడ్డి చేతులమీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు చిన్న కొర్పోల్ గ్రామానికి చెందిన చింతల పద్మ అశోక్ లకు , ఒక లక్ష 116 రూపాయల చెక్కును అందజేశారు గుంద్రపల్లి గ్రామానికి చెందిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య జగదీశ్వరి ,దంపతుల కూతురు సాత్విక సత్యం వారి వివాహ అనంతరం కల్యాణ లక్ష్మి లక్ష 116 రూపాయల చెక్కును నలగొండ సమ్మయ్య జగదీశ్వర్ లకు అందజేశారు కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే మరియు తాసిల్దార్ వేముల రాజ్ కుమార్, చేతుల మీద అందుకోవడం చాలా సంతోషంగా ఉందని ప్రభుత్వం అందించిన లక్ష మాకెంతో సహాయపడుతుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు



# ఇందిరమ్మ కమిటీలతో పారదర్శక పాలన: కె.ఎల్.ఆర్

మహేశ్వరం నియోజకవర్గంలో గూడు లేని పేదలు ఉండొద్దు
ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 14 చిక్కిరి శ్రీకాంత్

ఇందిరమ్మ కమిటీలతో పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందించేందుకు వారధులుగా పని చేస్తారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ప్రజాపాలనలో ఇచ్చిన అర్జీల ఆధారంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించి రూ.5లక్షల వరకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించనుందని కేఎల్ఆర్ తెలిపారు.మహేశ్వరం పట్టణంలో కాకి ఈశ్వర్ నివాసంలో కాంగ్రెస్ నాయకులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.ఇంటి స్థలం ఉన్న విడతల వారిగా సర్కార్ సహాయం అందించేందుకు ఇందిరమ్మ కమిటీలు కృషి చేస్తాయన్నారు కిచ్చెన్నగారు. గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలను పర్యవేక్షించేందుకు మండలాలు, డివిజన్ల వారిగా 5 నుంచి 8 మందిని స్పెషల్ అబ్జర్వర్లను పార్టీ నాయకులను నియమిస్తున్నట్లు లక్ష్మారెడ్డి తెలిపారు.ఇంటి స్థలం ఉన్న వారికి ఆర్థిక సహాయం.... ఇళ్లు, స్థలం లేని అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్స్ ఇస్తామని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు.మహేశ్వరం నియోజకవర్గంలో గూడు లేని పేద, మధ్య తరగతి ప్రజలు స్థానిక ఇందిరమ్మ కమిటీలను సందర్శించాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అల్లు అర్జున్ కు సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని కోరడం ఎర్రబెల్లి అవివేకమే

టిపిసిసి గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్
ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



అల్లు అర్జున్ అరెస్టు నేపథ్యంలో చట్టం తన పని తాను చేసుకు పోతుందని సామాన్యులకైన,సెలబ్రిటీ లకు అయినా చట్టం ఒకే విధంగా పనిచేస్తుందని సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారని టిపిసిసి గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ తెలిపారు అల్లు అర్జున్ ను అరెస్టు చేసినందుకు ఇంతలా ప్రశ్నిస్తున్న ఎర్రబెల్లి దయాకర్ రావు ఆ సంఘటనలో ఒక మహిళ ప్రాణం,ఆ మహిళ కుటుంబ పరిస్థితి,మృతితో పోరాడుతున్న 9 ఏళ్ల పిల్లాడి పరిస్థితి గురించి దయాకర్ రావు ఆలోచించడం లేదన్నారు.కన్నతల్లి లేకుండా పిల్లవాడు ఎలా బ్రతుక గలడు ఎర్రబెల్లి దయాకర్ రావు అర్థం చేసుకోవాలన్నారు బాధిత కుటుంబ తరపున పోరాడుతున్న సీఎం రేవంత్ రెడ్డికి మద్దతుగా నిలబడాల్సింది పోయి అల్లు అర్జున్ కి సీఎం క్షమాపణ చెప్పాలని కోరడం ఆయన అవివేకమే అని తెలిపారు రాష్ట్రంలో ఏ సంఘటన జరిగిన సీఎం రేవంత్ రెడ్డి పై బురద జల్లడం ఇకనైనా ఎర్రబెల్లి దయాకర్ రావు మానుకోవాలని వెంకట రమేష్ గౌడ్ హితువు పలికారు.

# విద్యార్థిని విద్యార్థులను ప్రపంచంతో పోటీపడేలాగా తీర్చిదిద్దాలి



విద్యార్థుల శారీరక దృఢత్వానికి మానసిక దృఢత్వానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి
కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా,

మునుగోడు నియోజకవర్గం, చౌటుప్పల్ లోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాలలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని గ్రేహౌండ్స్ అసాల్ట్ కమాండ్ ఎన్. శుభం ప్రకాష్ ఐపిఎస్ తో కలిసి ప్రారంభించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.గురుకుల పాఠశాలకు వచ్చిన గౌరవ ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికిన విద్యార్థినులు సిబ్బంది అనంతరం విద్యార్థినులు వారి తల్లిదండ్రులతో కలిసి హాస్టల్లో భోజనం చేసిన రాజగోపాల్ రెడ్డి మెస్ చార్జీల పెంపు అనేది ఎప్పటినుండో ఉన్న డిమాండ్దానిని మా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చింది ఆరోగ్యం బాగుండాలంటే మంచి ఆహారం తీసుకోవాలి ప్రతి విద్యార్థికి శారీరక, మానసిక దృఢత్వం అవసరం మన పిల్లల్ని మనం ఇంట్లో ఎలా చూసుకుంటామో హాస్టల్లో ఉండే పిల్లల్ని సిబ్బంది అలాగే చూసుకోవాలిప్రపంచంతో పోటీపడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలి ప్రభుత్వం విద్యా వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తుంది ప్రతి ఒక్కరు కష్టపడి చదివి తల్లిదండ్రులకు ఈ ప్రాంతానికి దేశానికి పేరు తేవాలి.

# లక్షట్ పేటలో డైట్ కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభోత్సవం

పాల్గొన్న మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్ రావు కలెక్టర్ కుమార్ దీపక్
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా



లక్షట్ పేట్లో శనివారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల (బాలికల) పాఠశాలలో డైట్ కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని గురుకుల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ , మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రారంభించారు.పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొని అనంతరం వసతి గృహంలో పరిసర ప్రాంతాలను సందర్శించి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేస్తు, భోజనం ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు, ప్రతిరోజు విద్యార్థులకు వైద్యం ఎలా అందిస్తున్నారో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 40 శాతం డైట్ కాస్మోటిక్ చార్జీల పెంపును విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో డిఆర్డివో సంజీవ్ రెడ్డి , పాఠశాల ప్రిన్సిపల్ , ఉపాధ్యాయులు , లక్షెటిపేట్ మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, నాయకులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# ప్రభుత్వాసుపత్రినిఅభివృద్ధి చేయండి

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 14 :



మెదక్ జిల్లా. శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్, మరియు మండల నాయకుల ఆధ్వర్యంలో నర్సాపూర్లో శనివారం రోజున జిల్లా మంత్రి కొండా సురేఖను కలిసి మండల కేంద్రంలోని పలు అభివృద్ధి పనులను చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని, మండల కేంద్రానికి 108 అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని, మండల అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చదువు తో భవిష్యత్తు లో ఏదైనా సాధించవచ్చు

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి. మంచిర్యాల డీసీపీఏ. భాస్కర్ ఐపిఎస్.
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా మంచిర్యాల




డిసిపి భాస్కర్ ఐపీఎస్ ఎస్టి బాయ్స్ హాస్టల్ లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నూతన మెను పట్టిక విధానం లో విద్యార్థుల కు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలనే ఉద్దేశ్యం తో రెసిడెన్షియల్ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ విద్యాలయాలు ఆశ్రమ పాఠశాలలు మోడల్ స్కూల్స్ లలో కామన్ మెన్యూ కార్యక్రమం అమలు లో భాగంగా మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., గారు ఇతర ప్రభుత్వ అధికారులతో కలిసి విద్యార్థుల తో మాట్లాడినారు విద్యార్థులకు అందిస్తున్న ఆహారం పరిశీలించి పలు సూచనలు చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ.విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ మరియు మంచి నడవడికతో టీచర్ లు చెప్పే పాఠలు, మంచి విషయాలు శ్రద్ధ గా విని మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. జీవితంలో మంచిగా చదవడం వల్ల ఏదైనా సాధించవచ్చు అని ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు అన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. సిబ్బంది తో మాట్లాడుతూ.పాఠశాల మరియు రెసిడెన్షియల్ స్కూల్స్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎలాంటి పొరపాట్లు జరగకుండా పరిశుభ్రత విషయం లో పలు జాగ్రత్తలు తీసుకోవాలని, వంటకు ఉపయోగించే నీటి ట్యాంక్ లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోదరావు, స్కూల్ టీచర్స్, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవపీతంగా అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,డిసెంబర్ 14 :



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని తిమ్మాపూర్ గ్రామంలో శనివారం రోజున అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించిన అయ్యప్ప స్వాములు. 41 రోజుల కఠోరమైన నియమనిష్ఠలతో, వ్రత దీక్షను స్వీకరించి, హరిహర సుతులైన, అయ్యప్ప స్వామి దర్శనానికి తిమ్మాపూర్ గ్రామంలోని అయ్యప్ప స్వాములు ఇరుముడితో కేరళ రాష్ట్రంలోని శబరిమల ఆలయానికి బయలుదేరారు. శరణు ఘోషలతో, అయ్యప్ప నామాలతో, యాత్రకు బయలుదేరడం జరిగింది.




# నూతన హంగులతో సరికొత్త పాన్ కార్డు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

అలెర్ట్ మెస్సేజ్ ఇండియా వైస్ గా సరి కొత్త పాన్ కార్డు (పాన్ 2.%ూ%)త్వరలో రాబోతుంది.ఈ పాన్ కార్డు నూతన హంగులతో మరింత సెక్యూరిటీ గా,కొత్త టెక్నాలజీ తో డెవలప్ చేసిన బార్ కోడ్ తో ఉంటుంది.ఇక మీదట పాన్ కార్డు జిరాక్స్ ఇవ్వకుండా బ్యాంకు లలో కానీ, ఎల్ఐసి తదితర కార్యాలయాలలో కానీ పాన్ కార్డు లో ఉన్న బార్ కోడ్ స్కాన్ చేస్తే మీ డీటెయిల్స్ మీ పూర్తి అడ్రెస్ తో వచ్చేస్తాయి.కాగా ఈ కొత్త పాన్ కార్డు అప్డేట్ చేస్తున్నామని ఓటీపీ చెప్పమని సైబర్ నేరగాళ్ళు వల విసురుతున్నారు.జాగ్రత్త గా ఉండండి. మీకు నమ్మకమైన మీ సేవ కేంద్రాలలో అప్ డేట్ చేసుకోవాలని తెలిపారు.

# అయ్యప్ప మాల వేసుకున్న భక్తులు గురుస్వాముల ఆజ్ఞను తూచా తప్పకుండా పాటించాలి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



శనివారం అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణనను దాచేపల్లి రాజు - అనిత రోహిత్, ఆకాష్‌దాచేపల్లి విజయ్ - కావేరి ఆదిత్య, ఉద్వితకుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ నిర్వహించినారు ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి వేద పండితులతో ఆశీర్వాదం తీసుకున్నారుఅన్నప్రసాద వితరణ దాతలు మాట్లాడతు కేరళలో ఉన్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి శ్రీధర్మశాస్త్రగా వెలసి ఈ కలియుగంలో ప్రతి ఒక్కరి కోరికలు తీరుస్తూన్నారు స్వామివారి మాల వేసుకున్న భక్తులైన మీకు అన్నప్రసాద వితరణ చేయడం మా అదృష్టంమాల వేసుకున్న ప్రతి అయ్యప్ప భక్తుడు గురుస్వామిల ఆజ్ఞలు తూచా తప్పకుండా పాటిస్తూ మీరు కూడా గురు స్థానంలోకి వెళ్లాలని కోరుకున్నారుఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురుస్వామి గురుస్వాములు తుర్పటి శంకర్ చింతల సాయిలు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి ఉప్పు ఆంజనేయులు అంతటి రాముగౌడ కంచర కుంట్ల వెంకట్ రెడ్డి సుక్క సుదర్శన్ పెద్దగోని రమేష్ గౌడ్ కుంటల శశికాంత్ ఉస్కగుల నాగరాజుగౌడ్ బొరేం దయాకర్ రెడ్డి తిరందాసు జగన్నాథం పల్సం రాజేష్ గౌడ్ పాశం కృష్ణ పాలమకుల అశోక్ కేతరాజు మహేష్ దోర్నాల పాండు కడారి నరసింహ శ్రీను అనిల్ తదితరులు పాల్గొన్నారు

ఇట్లు

సత్య దేవా సహిత అయ్యప్పదేవాలయ కమిటీ చౌటుప్పల్

# ఇందిరమ్మ ఇళ్లు బీద ప్రజలకే ఇవ్వాలి.దొడ్డి తాతారావు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం బీద ప్రజలకు మాత్రం ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ కో కన్వీనర్ దొడ్డి తాతారావు అయినవోలు పవన్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.పార్టీలకు అతీతంగా బీద ప్రజలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఇండ్ల మంజూరు చేయడంలో దళారులను దూరం పెట్టి ఎటువంటి అవినీతి జరగకుండా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని పూరి గుడిసెలు ఉన్నవారికి కాళీ స్థలం ఉన్న వారికి మాత్రమే మంజూరు చేయాలని కోరారు ప్రభుత్వం 6 గ్యారంటీలు 420 హామీలు ప్రజలకు ఇంవటం జరిగింది అందులో ఒకటి కూడా పూర్తిగా అమలు కావడం లేదు రైతు రుణమాఫీ సగం మంది రైతులకు మాత్రమే చేసారు.స్త్రీలకు బస్సు ఫ్రీ ఇచ్చారు బస్సులు తగ్గించారు. దానితో స్త్రీలకు అనేక ఇబ్బందులు ఆటో కార్మికులకు నష్టం చేసారు.వారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.వారికి ఆర్థిక సహాయం 12 వేలు ఇస్తామన్న హామీని నెరవేర్చ లేదు గ్యాస్ 5వందలకే అన్నారు 1000 రూ కట్టించికుంటున్నారు.కళ్యాణ్ లక్ష్మి తులం బంగారం మోసం చేసారు.రైతు బంధు 15 వేలు కౌలు రైతు మోసపోయడు.ఇందిరమ్మ ఇంటి పథకం కూడా సగం మందికి ఇచ్చి చేతులు దులుపుకోవద్దు ఈ నియోజకవర్గంలో 3500 ఇళ్లు ఇవ్వాలి 5 మండలాలకు 700 వందల చొప్పున మంజూరు చేయాలని ఇది బీద ప్రజలకు ఏంతో ఉపయోగం ప్రజలను మోసం చేయవద్దు అని కోరుతున్నాము.అదే విధంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు గెలుపుకి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు కష్ట పడి గెలిపిచారు.అసెంబ్లీ ఎన్నికల సమయం లో చర్ల మండలానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని చర్ల కు డిగ్రీ కళాశాలఫైర్ స్టేషన్ ఒద్దిపేట చెక్ డామ్‌బస్టాండ్ నుంచి కాలేజీ వరకు రోడ్డు వేయించాలని డిమాండ్ చేశారు.

# అర్జున్ అరెస్టు,జైలు,బెయిల్ సినిమా సూపర్ హిట్

ప్రజా గొంతుక న్యూస్ డిస్క్, డిసెంబర్ 14:

## ఇలాంటి న్యాయం సామాన్యులకు దక్కేనా ?




టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ అరెస్టు, జైలు, బెయిల్ సినిమా సూపర్ హిట్. ఈ వ్యవహారంలో పోలీసులు నడిపిన కథ, కోర్టు ఇచ్చిన క్లైమాక్స్ బంపర్ హిట్. కేవలం 12 గంటల వ్యవధిలోనే సెలెబ్రిటీ అల్లు అర్జున్ అరెస్టు కావడం, పోలీసుల విచారణ ఎదుర్కొవడం, జైలుకు వెల్లడం, బెయిల్ పై హీరోగా బయటికి రావడం అంతా పుష్ప -2 ప్రీమియర్ షో ను తలదన్నేదిగా ఉంది. హైదరాబాద్ సంధ్య థియేటర్ లో పుష్ప-2 సినిమా చూడటానికి అల్లు అర్జున్ వచ్చినప్పుడు చోటు చేసుకున్న తొక్కిసలాటలో ఒక మహిళ మృతి చెందింది. ఆమె కుమారుడు ఆసుపత్రిలో చావు బతుకుల మధ్య పోరాడుతున్నాడు. ఈ ఘటనకు సంబందించి అల్లు అర్జున్ ను పోలీసులు అరెస్టు చేశారు. అంతకు ముందే పలువురిని పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపించారు.

అయితే, అల్లు అర్జున్ అరెస్టు వ్యవహారంలో హై డ్రామా చోటు చేసుకుంది. పోలీసులు, న్యాయ వ్యవస్థలు రోజంతా పని చేశాయి. ఆగమేఘాల మీద అర్జున్ ను ఇంటికి పంపించడానికి దర్యాప్తు, న్యాయ వ్యవస్థలు ఉరుకులు పరుగులు తీశాయి. ఒక కోర్టు 14 రోజుల రిమాండ్ విధిస్తే, ఆ వెంటనే మరో కోర్టు బెయిల్ ఇచ్చేసింది. మొత్తం మీద ఆ సెలెబ్రిటీని సగౌరవంగా ఇంటికి పంపించాయి.ఈ వ్యవహారంలో మరో గమ్మత్తు చోటు చేసుకుంది. ఏ ఒక్కరి ష్యూరిటీ లేకుండానే , ఒక్క పైసా జమ చేయకుండా, కేవలం రూ. 50 వేల బాండ్ పేపర్ మాత్రమే రాసి ఇవ్వడంతోనే మధ్యాంతర బెయిల్ మంజూరైంది. ఇలాంటి వెసులుబాటు సామాన్యులకు అసాధ్యం అని న్యాయవాదులు అంటున్నారు. మొత్తానికి న్యాయస్థానాల్లో కూడా సెలెబ్రిటీలకు ఒక న్యాయం, సామాన్యులకు ఒక న్యాయం అని భావించే పరిస్థితి కనిపిస్తుంది.దర్యాప్తు సంస్థలు, న్యాయ వ్యవస్థలు ఈ స్థాయిలో కాకున్నా... అంతో ఇంతో నిబద్ధతతో సామాన్యుల విషయంలో వ్యవహరిస్తే జైళ్లలో ఇంత మంది ఏళ్లతరబడి మగ్గి ఉండే పరిస్థితి ఉండేది కాదు. కోర్టుల్లో లక్షలాది కేసులు ఉండేది కాదు. చట్టం, ధర్మం నాలుగు పాదాలపై నడుస్తున్నాయా అన్న ప్రశ్నకు సరైన సమాధానం వచ్చుండేది. చట్టం కొందరికి చుట్టంగా మారి, అధికారం వారికి దాసోహం చేస్తున్నంత కాలం చట్టం, ధర్మం సామాన్యుడి ధరి చేరబోవనే నానుడికి అల్లు అర్జున్ అరెస్టును ఒక ఉదంతంగానే పరిగణించవలసి ఉంటుంది. సంధ్య థియోటర్ వ్యవహారంలో అరెస్టైన వారందరి విషయంలో పోలీసులు, న్యాయ వ్యవస్థలు ఇదే విధంగా వ్యవహరించక పోవడం కూడా గమనార్హం. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందనే ప్రచారంలో వాస్తవం ఈసమెత్తైన లేదన్నది ఈ సంఘటనతో తేటతెల్లమవుతోంది. బెయిలుకు అర్హత ఉండి కూడా, విడిపించే వారు లేక లక్షలాది మంది జైళ్లలోనే ఉండిపోతున్నారు. ఆ విధంగా జైళ్లలో మగ్గుతున్న వారికి ధనం, పరపతి, కులం, హెూదా, మతం, ప్రాంతం, అధికారం ఏవీ కూడా దరి చేరడం లేదు. ఇవన్నింటిలో ఏ ఒక్కటి అండగా నిలబడలేక పోతున్నాయి. అందుకే చట్టం వారికి చుట్టం కాలేక పోతుంది. దేశంలోని కోర్టులలో దాదాపు నాలుగున్నర కోట్ల కేసులు పెండింగ్ లో ఉన్నాయి. ఈ కేసుల్లో ఏ ఒక్క వ్యవస్థ కూడా వేగంగా నిర్దిష్టంగా తమ ధర్మాన్ని నిర్వర్తించలేక పోతున్నాయి. సామాన్యుడు కావడం, పరపతి లేక పోవడం, అంద%-%దండ ఆమడ దూరంలో కూడా కనిపించక పోవడంతో లక్షలాది మంది జైళ్లలో మగ్గుతున్నారు.అల్లు అర్జున్ అరెస్టు వ్యవహారంలో పోలీసులు, న్యాయ వ్యవస్థ ఎంత వేగంగా పని చేసిందో దేశ ప్రజలంతా చూశారు. ఉదయం పదున్నరకు ప్రారంభమైన ఈ హై డ్రామా రాత్రి 12 గంటలకే ముగియడం సామాన్యులకు ఒకింత ఆశ్చరం అనిపించవచ్చు కాని, కథ నడిపిన వారికి అదేమంత ఆశ్చర్యం అనిపించక పోవచ్చు. గంటల వ్యవధిలోనే పోలీసు విచారణను ఎదుర్కొని జైలును చూసి, బెయిలును ముద్దాడటం పుష్ప -2 హీరోకే సాధ్యమైంది. అల్లు అర్జున్ నిజంగానే అదృష్ట వంతుడు. ఆయన ఒక సెలెబ్రిటీ కావడం వల్లనే అన్ని వ్యవస్థలు కాలుకు బలపం కట్టుకొని పరుగులు తీశాయి. సామాన్యుడి విషయంలో కూడా పాలన, న్యాయ వ్యవస్థలు ఇంత కాకున్న ఇంతలో కొంతైన వేగంగా పని చేస్తే జైళ్లు కిక్కిరిసి ఉండేవికావు. న్యాయ స్థానాల్లో లక్షల సంఖ్యలో కేసులు పెండింగ్ లో ఉండేవే కావు. సామాన్యుడికి ఒక న్యాయం, సంపన్నుడికి ఒక న్యాయం అన్నట్లుగా అల్లు అర్జున్ అరెస్టు, విడుదల అంశం తెరమీదికి వచ్చింది.న్యాయ వ్యవస్థలు, పాలకులు, కార్యనిర్వాహకులు సామాన్యుల పట్ల నిబంధతతలో వ్యవహరించడం ద్వారానే కోర్టులలో కేసుల సంఖ్య తగ్గుతుంది. జైళ్లలో మగ్గుతున్న వారు జన జీవన స్రవంతిలో కలిసిపోయే అవకాశం ఉంటుంది. లేని పక్షంలో న్యాయం, ధర్మం సామాన్యుడికి ఆమడ దూరం అనే అపఖ్యాతి కొనసాగతం తథ్యం.

# గురుకులాల్లో పౌష్టిక ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

సూర్యాపేట గురుకుల పాఠశాలను నేను దత్తత తీసుకుంటాను విద్యార్థుల ఎడ్యుకేషన్ టూర్స్ కు టూరిజం కార్పొరేషన్ తరపున సహకారం అందిస్తా డైట్ చార్జీల పెంపుతో విద్యార్థులకు అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని ప్రారంభించిన రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి




ప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్14) సూర్యాపేట: నిరుపేద విద్యార్థులు చదువుకునే గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచిందని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బాలుర గురుకుల పాఠశాలలో వారు డైట్ చార్జీల పెంపు నూతన మెనూ అమలు ప్రారంభ కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం అన్ని గురుకుల పాఠశాలలో సంక్షేమ హాస్టల్లో డైట్ చార్జీలను పెంచిందని, 8 సంవత్సరాల తర్వాత 40% డైట్ చార్జీలను అదేవిధంగా పదహారేళ్ల తర్వాత కాస్మోటిక్ చార్జీలను 200% ప్రభుత్వం పెంచిందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హాస్టల్లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ హాస్టల్ అన్ని ప్రత్యేక సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు డైట్ మరియు కాస్మోటిక్స్ ఛార్జీలను పెంచాలని నిర్ణయించిందని అన్నారు. పేద విద్యార్థులకు మంచి చదువు అందించాలని, ప్రతి మండలానికి ఇంటిగ్రేట్ స్కూలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారని 1వ తరగతి నుండి ఇంటర్ వరకు చదువుకునే విధంగా శ్రీకారం చుట్టారని తెలిపారు. బాలుర గురుకుల పాఠశాలలో బెంచీలు, బాత్రూములు కట్టించే బాధ్యత నేను తీసుకుంటానని అలాగే అదనపు తరగతి గదులు లేక ఇబ్బంది అవుతుందని దీనిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేస్తానని అన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సూర్యాపేట లో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలో పలు సమస్యలను సిబ్బంది తన దృష్టికి తీసుకువచ్చారని ఈ విద్యాలయాన్ని తాను దత్తత తీసుకొని ముఖ్యమంత్రితో మాట్లాడి ప్రత్యేకంగా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అన్నపూర్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ రామ్మూర్తి, ప్రిన్సిపాల్ విద్యాసాగర్, కౌన్సిలర్ గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

# స్వాములకుఅన్నదానం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

జిల్లా కేంద్రంలోని శనబరినగర్ లోని శ్రీధర్మశాస్తా అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో అన్ని మాలాధారణ స్వాములకు నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగి ఎస్ఎస్ఆర్ ప్రసాద్ తో పాటు కుటుంబ సభ్యులు పాల్గొని గణపతి, సుబ్రమణ్యస్వామి, హరిహరపుత్ర అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వామికి మహానైవేద్యం సమర్పించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ఆధ్యాత్మీకతను అలవర్చుకోవాలని చెప్పారు. అనంతరం ఆయన తల్లిదండ్రులు క్రీ.శే సోమగాని రమణయ్య-కమలమ్మల జ్ఞాపకార్ధం అన్నదాన సేవా కమిటీకి ఆర్థికసాయం చేశారు. కమిటీ సభ్యులు ఎస్ఎస్ఆర్ ప్రసాద్ ను పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అన్నదాన సేవా సమితి నిర్వహకులు ఎర్రంశెట్టి ఉపేందర్, వెంపటి పురుషోత్తం, తోట నరసయ్య, అంతటి విజయ్, రాచకొండ కృష్ణ, గొట్టిపర్తి శ్రీకాంత్, మేరెడ్డి ప్రకాష్, మైలారిశెట్టి కృష్ణ, చెంచల లక్ష్మణ్, గుగులోతు వీరన్న నాయక్ ,కందికట్ల రమేష్ రత్నజ పాల్గొన్నారు.





# చాకరిమెట్లలోసత్యనారాయణ స్వామి వ్రతాలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,డిసెంబర్ 14 :

మెదక్ జిల్లా. శివంపేట మండలం, చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి ఆలయం వద్ద శనివారం పురస్కరించుకొని భక్తులు స్వామిని పెద్ద ఎత్తున దర్శించుకున్నారు. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులతో ఆలియా పరిసర ప్రాంతాల భక్తులతో కిటకిట ఆడింది. భక్తులు సామూహిక సత్యనారాయణ వ్రతాలను జరుపుకున్నారు. ఆలయ చైర్మన్ ఆంజనేయ శర్మ, ఈఓ శ్రీనివాస్ ఏర్పాట్లను చేశారు.

# అయ్యప్ప స్వామి మహా పడిపూజ వేడుకలు ఘనంగా నిర్వహణ

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం జల్లి వెంకటేష్ ముదిరాజ్, జెల్లీ మహేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా జరిగింది. స్వామివారి ఆశీస్సులు పొందేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, ఆధ్యాత్మిక ఉత్సాహంతో పూజల్లో పాల్గొన్నారు.ప్రత్యేక పూజలు,శ్రీనాథ్ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులు స్వామివారిని ప్రార్థించి ఆధ్యాత్మిక శాంతి పొందారు. స్వామి భక్తుల కోసం స్వామివారి నామస్మరణతో మంత్రముగ్ధులైన వాతావరణం నెలకొంది.శబరిమల మహా పాదయాత్ర సన్మానం. ఈ సందర్భంగా శబరిమల మహా పాదయాత్ర విజయవంతంగా పూర్తి చేసి తిరిగి వచ్చిన మునుగాల ప్రభాకర్ మామవారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షులు శేఖర్ యాదవ్, పాదయాత్ర విజయవంతంగా పూర్తిచేసిన ప్రభాకర్ స్వామిని అభినందించి సన్మానించారు."ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప!"ఈ వేడుకలతో నార్సింగి ప్రాంతం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది.

## అపార్ ఐడి విద్యార్థికి తప్పనిసరి. ఎంఈఓ పరిటాల

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అపార్ ఐడి తప్పనిసరిగా అవసరమని ఏం.ఈ.ఓ పరిటాల వెంకటరమణ అన్నారు.వాణి విద్యానికేతన్ లో జరిగిన అపార్ ఐడి అవసరాన్ని తెలియజేస్తూ జరిగిన తల్లిదండ్రుల సమావేశంలోఆయన మాట్లాడారు.ఈ రోజు తీసుకునే అపార్ ఐడి సర్టిఫికెట్ 12తరగతివరకు ఉపయోగపడుతుందని యం.ఈ.ఓ అన్నారు.తల్లిదండ్రులు అవసరమైన సమాచారం తో అపార్ పూర్తి అయ్యేందుకు సహకరించాలని ఆయన కోరారు.శ్రీవాణి విద్యానికేతన్ ప్రధానోపాధ్యాయురాలు మైనేని పద్మజ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉపాధ్యాయులు యాదగిరి, కొండలరావు పలువురు తల్లిదండ్రులు మాట్లాడారు.

# రాష్ట్ర ఒలంపిక్ సంఘం సభ్యులు మహేందర్ కు సత్కారం.



ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

తెలంగాణ రాష్ట్ర ఒలంపిక్ సంఘం కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ కు చెందిన సిలివేరి మహేందర్ ను శనివారం కరీంనగర్ లో ఉమ్మడి జిల్లాకు చెందిన పలు క్రీడా సంఘాల బాధ్యులతో పాటు, కరీంనగర్ జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి బి శ్రీనివాస్ గౌడ్ ఘనంగా సత్కరించారు. తెలంగాణ ఒలంపిక్ సంఘంలో మహేందర్ కు చోటు దక్కడం సుల్తానాబాద్ కు గర్వకారణమని పేర్కొంటూ శాలువాతో ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలన్నారు. కాగా ప్రస్తుతం మహేందర్ పెద్దపల్లి జిల్లా జూడో సంఘానికి ప్రధాన కార్యదర్శిగా, సుల్తానాబాద్ క్రికెట్ క్లబ్ కు కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి, డివైస్ఓ శ్రీనివాస్ గౌడ్, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి వేణుగోపాల్, కరీంనగర్ అర్బన్ జోన్ కార్యదర్శి అంతరి శంకరయ్య, కరీంనగర్ ఎస్ జి ఎఫ్ మాజీ కార్యదర్శి కనకం సమ్మయ్య, ఖో ఖో సంఘం బాధ్యులు వంగపల్లి సూర్య ప్రకాష్ తో పాటు క్రీడా పాఠశాల కోచులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 21న కళాకారుల సదస్సును విజయవంతం చేయాలి

వలిగొండ 14. ప్రజా గొంతుక ప్రతినిధి




ఈనెల 21న హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు కళాకారుల సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు ఉద్యమ కళాకారులు వందలాదిగా వచ్చి సదస్సును విజయవంతం చేయాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన అన్నారు ఇప్పటి కి అనేకమంది ఉద్యమకారులు నష్టపోయారని మరికొంతమంది రోడ్డున అడ్డా కూలీలుగా మారారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు 25వేల రూపాయల పెన్షన్ 250 గజాలు ఇంటి స్థలం ఇచ్చి అమలు చేసి ఉద్యమకారులను ఆదుకోవాలని అన్నారు

# ఎస్సీ హాస్టల్ కామన్ డైట్ ప్రోగ్రాం

ప్రజాగొంతుక న్యూస్ (పాపన్నపేట):



మండల కేంద్రమైన పాపన్నపేటలో శనివారం రోజున రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం మండల ప్రత్యేక అధికారి అయినటువంటి శ్రీ పి సురేష్ బాబు డి ఎల్ పి ఓ మెదక్ పాపన్నపేట గ్రామంలోని ఎస్సీ హాస్టల్ యందు,కామన్ డైట్ లాంచింగ్ ప్రోగ్రాంకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించడం జరిగినది మరియు పిల్లలతో సహా పంక్తి బోజనం చేయనైనది.వీరితో పాటు స్థానిక పంచాయతీ కార్యదర్శి మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# బీ సీ గురుకులంలోకామన్ డైట్ మెనూ ప్రోగ్రాంను ప్రారంభించిన

మున్సిపల్ చైర్ పర్సన్- ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :షేక్ షాకీర్: హాలియా :డిసెంబర్:14



హాలియా పురపాలక సంఘ పరిధిలో (మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల) బీసీ గురుకులంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కామన్ డైట్ మెనూ ప్రోగ్రాంను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి మరియు మున్సిపల్ కమిషనర్ యం.రామ దుర్గా రెడ్డి ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో బీసీ గురుకులం ప్రిన్సిపల్ భవాని , స్కూల్ స్టాఫ్, మున్సిపల్ మేనేజర్ యం ఏ రషీద్, మున్సిపల్ సిబ్బంది పాఠశాల విద్యార్థినిలు మరియు వారి యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

గోపాల్ పేట్ :-

మండల కేంద్రంలో పోలికే పహాడ్ గ్రామానికి చెందిన బొయ్య బీమయ్య (60) శనివారం ఉదయం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందా సత్య శీలా రెడ్డి మేఘారెడ్డి దృష్టికి తీసుకుపోగా ఎమ్మెల్యే మానవతా దృక్పథంతో స్పందించి వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం పార్టీ నాయకుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నరు.

# డైమండ్ జూబ్లీ వేడుకలలో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




ప్రజా గొంతుక డిసెంబర్ 14 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి

అశ్వారావుపేట మండల కేంద్రంలోగల ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీలో నిర్వహించిన డైమండ్ జూబ్లీ వేడుకలలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ చేనేత మార్కెటింగ్ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు,స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ,జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,భద్రాచలం ఐటిడిఏ పిఓ బి రాహుల్.డైమండ్ జూబ్లీ వేడుకలను ఉద్దేశించి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.అశ్వరావుపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీలో చదువుకొని ఎందరో విద్యార్థులు ఉన్నత స్థాయిలకు ఎదిగారని,ఎందరో వ్యవసాయ శాస్త్రవేత్తలు గా తీర్చిదిద్దిన కళాశాల ఈ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ కళాశాల అని మాట్లాడారు.ఈ యొక్క కార్యక్రమంలో జిల్లాస్థాయి మండల స్థాయి అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం సిఎంఆర్ఎఫ్ : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,ప్రతినిది డిసెంబర్ 14 (ప్రజాగొంతుక) :

ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, సీఎం రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు. మియాపూర్ డివిజన్ నడిగడ్డ తండా కి చెందిన విరేశం కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేకుకోగా ముఖ్య మంత్రి సహాయ నిధి సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసి ద్వారా మంజూరైన రూ. 2,50,000/- రెండు లక్షల యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన మంజూరి పత్రాన్ని.చెక్కును బాధిత కుటుంబానికి శనివారం ఎమ్మెల్యే గాంధీ అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి

ప్రజాగొంతుక న్యూస్ (పాపన్నపేట):

పాపన్నపేట్ మండలం నాగసానిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఏడుపాయల శ్రీనివాస్ గౌడ్ గారి అమ్మ నర్సమ్మ గారు మరణించిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి గారు వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది కార్యక్రమంలో స్థానిక నాయకులు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.



# పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేలా కాంగ్రెస్ ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమం. ఎమ్మెల్యే విజయరమణ రావు.








## ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

గర్రెపల్లి లోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల కళాశాల, భూపతి పూర్ లోని మహాత్మా జ్యోతిబా పూలే బాలుర బీసీ గురుకుల విద్యాలయంలో విద్యార్థులతో కలిసి భోజనం చేసి నూతన డైట్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు. చింతకుంట విజయరమణ రావు.రాష్ట్రంలో పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేలా ప్రజా ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు.సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి లోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల కళాశాల, భూపతి పూర్ లోని మహాత్మా జ్యోతిబా పూలే బాలుర బిసి గురుకుల కళాశాలలో కామన్ డైట్ న్యూ మెనూ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధన, వసతి సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు.కామన్ డైట్ మెన్యు ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు బ్యాండ్ మేళాలు వాయిద్యాలు వాయిస్తూ జిల్లా అధికారులు గురుకుల పాఠశాల సిబ్బంది విద్యార్థులు పూలు జల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ..మానవ వనరులే రాష్ట్రంలోని బలమైన వనరులని, వీరి అభివృద్ధి తోనే రాష్ట్ర అభివృద్ధి దాగి ఉందని అన్నారు. ప్రపంచంతో పోటీపడే విద్యార్థులను తయారు చేసేందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం దృఢ నిశ్చయంతో అడుగులు వేస్తుందని, మంచి పౌష్టికాహారం తీసుకుంటేనే పిల్లల దేహ దారుఢ్యం, మేదస్సు ఎదుగుదల నమోదు అవుతుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ధైర్యం చేసి డైట్ చార్జీలను గణనీయంగా పెంచి, నూతన డైట్ ప్రవేశ పెట్టామని అన్నారు. ప్రభుత్వం తమ కోసం ఉందనే నమ్మకం చదివే పిల్లలకు, తల్లిదండ్రులకు కలగాలని ఉద్దేశంతో కామన్ డైట్ లంచ్ కార్యక్రమం చేపట్టామని, ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని, బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే పౌష్టికాహారం, పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతులు అంశంలో గత పది సంవత్సరాలలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని అన్నారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా డైట్ చార్జీలు పెరగకపోవడం వల్ల విద్యార్థులకు పౌష్టికాహారం అందించలేక ఉపాధ్యాయులు చాలా కష్టాలు పడ్డారని , వీటిని గమనించిన ప్రజా ప్రభుత్వం కమిటీ వేసి పెరిగిన ధరలకు అనుగుణంగా 15 రోజులలో నివేదిక తెప్పించుకొని 40 శాతం డైట్ చార్జీలు పెంచామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు రాష్ట్రంలోని 8 లక్షల మంది విద్యార్థులకు ఉపయోగపడతాయని, దీని వల్ల ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం 470 కోట్లు అదనపు భారం పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఖజానా పై భారం పడిన పిల్లల భవిష్యత్తు కోసం భరిస్తున్నామని, వైద్యులతో సంప్రదించి పిల్లల ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరమైన పోషకాలు అందించేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. విద్యార్థులకు ప్రపంచ స్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను నిర్మిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పిల్లలకు కల్పించే సౌకర్యాలు తల్లిదండ్రులకు తెలియాలనే ఉద్దేశంతో వారిని ఆహ్వానించామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి నెలల తరబడి గురుకులాల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని వీటిని పరిశీలించి పూర్తి స్థాయిలో క్లియర్ చేశామని అన్నారు. గురుకులాలకు గ్రీన్ ఛానల్ ద్వారా వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టామని, ఇకపై నాణ్యతతో కూడిన వస్తువులు మాత్రమే సరఫరా చేయాలని, ఎక్కడ నాణ్యత లోపించిన ఉపేక్షించ కుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లైబ్రరీ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, గురుకుల పాఠశాలలా రిజినల్ కో - ఆర్డినేటర్ అంజలి ,గర్రెపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ గిరిజ, భూపతిపూర్ ఎం జె పి కళాశాల ప్రిన్సిపాల్ జె రాజేశం, తహసీల్దార్, ఎంపీడీవో, ప్రజా ప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## 16 నుంచి జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు .

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి

ఈనెల 16 నుంచి 21 వరకు క్రీడా సందడి.పెద్దపల్లి జిల్లాలో పూర్తయిన ఏర్పాట్లు.గ్రామ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'సీఎం కప్' క్రీడా పోటీలను పెద్దపల్లి జిల్లాలో జిల్లాస్థాయి పోటీలు ఈనెల 16 నుంచి 21వ తేదీ వరకు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి వివిధ క్రీడల అంశాలు, నిర్వహించనున్న వేదికల వివరాలను జిల్లా యూత్ క్రీడల శాఖ అధికారి సురేష్ విడుదల చేశారు. షెడ్యూల్ 16న బ్యాడ్మింటన్, యోగా (ఎఫ్సీఎం, మంథని), టీటీ (ఇండియన్ పబ్లిక్ స్కూల్, సుల్తానాబాద్). 17న హ్యాండ్ బాల్ సుల్తానాబాద్. 19న జూడో, రెజ్లింగ్ (ఇండియన్ పబ్లిక్ స్కూల్, సుల్తానాబాద్) ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ (బాలికలు, మహిళలకు, ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం సుల్తానాబాద్).20న హాకీ (యైటింక్లయిన్ కాలనీ), 20న అథ్లెటిక్స్ (బాలబాలికలు, పురుషులు, మహిళలకు, ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం, సుల్తానాబాద్) 21న ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ (బాలురు, పురుషులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం, సుల్తానాబాద్). 16 నుంచి 21 వరకు ఫుట్బాల్, చెస్, కరాటే, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్ మాట్లాడుతూ, ఈ పోటీల నిర్వాహణకు కమీటీలను ఏర్పాటు చేసినట్లు, క్రీడాకారులు పాల్గొని జిల్లా స్థాయిలో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని,రాష్ట్రస్థాయిలో పెద్దపల్లి జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.

## నాణ్యమైన విద్య, నాణ్యమైన భోజనం ప్రభుత్వ లక్ష్యం : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి,ప్రతినిది డిసెంబర్ 14 (ప్రజాగొంతుక) :







గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ బాలికల పాఠశాలలో జరిగిన నూతన మెనూ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి లతో కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అన్ని రకాల మంచి వసతులతో పాటు , నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది అని, గౌరవ సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకొని గొప్ప నిర్ణయం తీసుకున్నారని అన్నారు. విద్యార్థుల తరుపున నా తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. యూనిఫాం ప్రిపరేషన్ విధానం, స్టోరేజీ కిచెన్,డైనింగ్ ఏరియా నిర్వహణ యొక్క స్టాండర్డైజేషన్ పై తీసుకున్న చర్యల పై వివరించాల్సిన బాధ్యత మన అందరి పై ఉంది అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.విద్యార్థులు క్రమశిక్షణ తో కూడిన విద్య ద్వారా ఉన్నత పౌరులుగా ఎదుగుతారు అని తల్లిదండ్రుల ఆశలు, ఆశయాలను నెరవేర్చాల్సిన బాధ్యత మీ పైన ఉంది అని ,మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఎమ్మెల్యే గాంధీ ఆశించారు.విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన ఆహారం అందించాలని ఎమ్మెల్యే గాంధీ సూచించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న మెను వివరాలు,ఉపాధ్యాయులను, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.వంటశాల లోని,బియ్యాన్ని,సరుకులను నాణ్యతను పరిశీలించారు. వంటశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రిన్సిపాల్ కు, వంట సిబ్బందికి ఎమ్మెల్యే చైర్మన్ గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు నాయకులు గ్రంథాలయ డైరెక్టర్ గణేష్ ముదిరాజ్, మంత్రిప్రగడ సత్యనారాయణ రావు, వినోద్, వేణు గోపాల్ రెడ్డి ,నగేష్ ,ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని విద్యార్థులకు....నాణ్యమైన భోజనంనుఅందించడమే ప్రభుత్వ లక్ష్యం

ఏడుపాయల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

ప్రజాగొంతుక న్యూస్ (మెదక్ ప్రతి నిధి):









విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు పౌష్టికాహారం ను అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చర్యలు చేపట్టిందని, అందులో భాగంగానే ప్రభుత్వ పాఠశాలలో డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు చేసింది నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. శనివారం మెదక్ నియోజక వర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో మెస్ చార్జీల పథకాన్ని ప్రారంభించారు. అనంతరం డైట్ మెనూ చాట్ ఆవిష్కరించి విద్యార్థినులతో కలిసి భోజనం చేసారు. కాగా మొదటగా ఏడుపాయల వనదుర్గభవాని అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్వరలోనే ఏడుపాయల అభివృద్ధిపై ప్రత్యేక నిధులు రానున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి తో పాటు జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి వర్యులకు లేఖ రాసినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం పట్టణంలోని బ్రాహ్మణ వీధిలోని శ్రీశ్రీశ్రీ జగద్గురు దత్తాత్రేయ స్వామి జయంత్యుత్సవ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వందేళ్ళ మహాదేవాలయానికి ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి 29 కోట్ల 18 లక్షల రూపాయలు తీసుకురావడానికి కృషి చేసిన నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ను చర్చి పెద్దలు, పాస్టర్ లు ఘనంగా సన్మానించారు. అనంతరం రామాయంపేట పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల నాయకులు ప్రశాంత్ రెడ్డి, శ్రీకాంత్, భరత్ గౌడ్, నర్సింలు, మెదక్ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, కౌన్సిలర్ లు దాయర లింగం, ప్రవీణ్ గౌడ్, ఆవారి శేఖర్, గూడూరి క్రిష్ణ, గూడూరి అరవింద్, రాగి అశోక్, భూపతి యాదవ్, బాని, హపీజ్ మోల్సాబ్, తొడుపునూరి శివరామక్రిష్ణ, రామాయంపేట మండల నాయకులు పల్లె రాంచందర్, శివ, సుప్రభాత్ రావు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న డైట్ మెనూ ప్రారంభం.

ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచందర్





కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న డైట్ మెనూ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.బాలచందర్ విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో ప్రారంభించినారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా డైట్ చార్జీలు 40 శాతం,కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంచారని అన్నారు.పెంచిన ధరలకు అనుగుణంగా కొత్త డైట్ మెనూ ను ఈరోజు నుంచి ప్రారంభించడం జరిగిందని తెలిపారు.విద్యార్థులు చక్కగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని,ఉన్నత లక్ష్యాల దిశగా ముందుకు సాగాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం కామన్ డైట్ ప్లాన్ ను ప్రారంభించిందని పేర్కొన్నారు.తద్వారా పిల్లలకు పోషకాలతో కూడిన బలవర్ధక ఆహారం అందుతుందని అన్నారు.విద్యార్థులు మరింత మెరుగైన విద్యను అభ్యసించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం అన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి జీవితంలో స్థిరపడి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు.ముఖ్యంగా విద్యార్థులు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటున్నామనే భావనను దరి చేరనివ్వకుండా ఏకాగ్రతతో చదువుకుని జీవితంలో స్థిరపడడం ద్వారా కన్నవారి కలలు నిజం చేసి, గురువులకు,పాఠశాలకు, జిల్లాకు,మండలానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకోని రావాలని అన్నారు.తర్వాత కామన్ డైట్ ప్లాన్ ను లాంఛనంగా ప్రారంభించిన విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు గోపాల్, రాజు, చందర్, బాలరాజ్, హరిప్రసాద్, పాండు,బాలమణి,ఘంటసాల పెంటయ్య,పురుషోత్తం,హన్మ్య,రాము,నర్సు,విద్యార్థులు, వారి తల్లిదండ్రులు,హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి పడి పూజలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల మండలంలోని సంగేమ్ గ్రామంలో నివరం రోజున అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం అత్యంత వైభవో పేతంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించారు జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాళ్ళ సత్యనారాయణ మాజీ ఎంపీటీసీ సభ్యులు వెంకా గౌడ్ శంకర్ గౌడ్ రామ్చందర్ రావు తదితరులు పాల్గొన్నారు

# పెడిమల్ల రాజు కుటుంబాన్ని పరామర్శించిన ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



మన్నెగూడెంకు చెందిన కోరుట్ల పాత్రికేయులు పెడిమల్ల రాజు, ప్రభాకర్ల మాతృమూర్తి గంగుబాయి అనారోగ్యంతో బాధపడుతు సోమవారం మృతి చెందగా తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ కోరుట్ల కు చెందిన పాత్రికేయులతో కలిసి శనివారం వారిని పరామర్శించారు.శనివారం మన్నెగూడెంలో పెడిమల్ల కుటింబీకులను కలిసిన నాయకులు మృతికి గల కారణాలు అడిగి తెలుసుకొని పెడిమల్ల గంగాధర్ వారి సోదరులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట డాక్టర్ బి సురేందర్ పాత్రికేయులు సామల్ల శ్రీనివాస్, ఉరుమడ్ల శ్రీనివాస్, హైమద్, కత్తిరాజు శంకర్ నాయకులు శనిగారపు రాజేష్,మనోజ్, శంభోజి మదు, మహారాజు, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కార్యకర్తలకు అండగా నిలిచిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

ప్రజాగొంతుక న్యూస్ డిసెంబర్ 14, చర్లపల్లి.



మేడ్చల్ జిల్లా, కాప్రా మున్సిపాలిటీ, చల్లపల్లి డివిజన్‌కు చెందిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి తన పుట్టినరోజు సందర్భంగా మహిళా కార్యకర్తల కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా సమాజ సేవకు ముందడుగు వేసిన శ్రీదేవి, సొంత ఖర్చులతో పిండి గిర్ని, అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీ మిషన్‌లను మహిళా కార్యకర్తలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ... మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రోత్సాహం కల్పించడమే తన లక్ష్యమని బొంతు శ్రీదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడిగ ప్రభాకర్ గౌడ్, సనం రాజు, శ్రీకాంత్ యాదవ్, ముత్యాలు, నజీర్, మురళి గౌడ్, తన్వీర్ నర్సింహారెడ్డి, వై సత్యం, నవనీత, అరుణ, సంధ్య, మున్ని రమ, పలువురు స్థానిక మహిళా కార్యకర్తలు పాల్గొని ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. పుట్టినరోజును సేవా కార్యక్రమంగా మార్చుకుని ఆదర్శంగా నిలిచిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవికి మహిళా కార్యకర్తలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# చందానగర్ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లో మైన్ డైమండ్ షో



శేరిలింగంపల్లి,ప్రతినిది డిసెంబర్ 14 (ప్రజాగొంతుక) :

ప్రముఖ ఆభరణాల సంస్థ మలబార్ గోల్డ్ డైమండ్స్ చందానగర్ శాఖలో మైన్ డైమండ్ షో ఆభరణాల ప్రదర్శన ప్రారంభించారు.ఈ సందర్భంగా శనివారం చందానగర్ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ శాఖలో తమ విలువైన కస్టమర్లు మలబార్ గోల్డెన్ డైమండ్స్ మేనేజ్మెంట్ మెంబర్స్ తో కలిసి మైన్ డైమండ్ షో ప్రదర్శన ప్రారంభించారు.ఈ సందర్భంగా మలబార్ గోల్డ్ కస్టమర్లు మాట్లాడుతూ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ మైన్ డైమండ్ షో ప్రదర్శన ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలియజేశారు.ఈ మైన్ డైమండ్ షోలో రోజు ధరించే నగలు వివాహ ఆభరణాలు లైట్ వెయిట్ ఆభరణాలు ఎన్నో కొత్త వెరైటీలు యువతను అట్రాక్ట్ చేసే విధంగా ఉన్నాయి.ఈ షో 14 డిసెంబర్ నుండి 18 డిసెంబర్ వరకు చందానగర్లో ఈ షోను నిర్వహిస్తున్నారు.ఈ డైమండ్ షో లో భాగంగా,వజ్రాభరణాల కొనుగోలు పై వజ్రాల విలువలో 25% వరకు తగ్గింపు ,పాత వజ్రాభరణాల ఎక్స్చేంజి పై 100% విలువను పొందండి.ఈ ఆఫర్లు 2025 జనవరి 12 వరకు మాత్రమే,షర.ఆడవాళు చందానగర్ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ బ్రాంచ్ కి వచ్చి మైన్ డైమండ్ షో అవకాశాన్ని వినియోగించుకోండి అని తెలిపారు.

# టెంట్ హౌస్ ను ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,ప్రతినిది డిసెంబర్ 14 (ప్రజాగొంతుక) :

నూతనంగా ఏర్పాటు చేసిన "ఎండి టెంట్ హౌస్ ను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిధిగా పాల్గొని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా టెంట్ హౌస్ ఓనర్ అబ్దుల్ నబీ జన్మదినం సందర్భంగా స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అలాగే మరికొందరికి ఉపాధి కల్పించాలని, యువత యొక్క స్వయం ఉపాధి ద్వారా దేశాభివృద్ధి తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పురం విష్ణువర్ధన్ రెడ్డి, చాంద్ పాషా, శ్రీరామ్ నగర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్ష్మయ్య, వైస్ ప్రెసిడెంట్ ఈశ్వర్ గౌడ్, జనరల్ సెక్రటరీ రాజేందర్ గుప్త, గౌరవ సలహాదారులు నర్సింహా చార్యులు, టెంపుల్ ప్రెసిడెంట్ విజయ్ రెడ్డి, రంజిత్ సాగర్, రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో 38వ మండల పూజ మహోత్సవం



ప్రజా గొంతుక డిసెంబర్ 14 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

ఈరోజు దేవరకొండ అయ్యప్ప స్వామి దేవాలయంలో 38వ మండల పూజ మహోత్సవం కార్యక్రమం సందర్భంగా దేవాలయ గౌరవాధ్యక్షులు చిలువేరు చంద్రమౌళి గురుస్వామి మరియు ఆలయ పెండ్కర్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 38వ మండల పూజ మహోత్సవ పోస్టర్ రిలీజ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చిలివేరి చంద్రమౌళి గురు స్వామిగారు మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన మండల పూజ మహోత్సవము మరియు 22వ తేదీన స్వామి వారి ఊరేగింపు 23వ తారీకు మహా పడిపూజ కార్యక్రమం నల్లగొండ జిల్లాలోనే అత్యంత వైభవంగా నిర్వహించబడును కావున అయ్యప్ప స్వాములు అయ్యప్ప భక్తులు దేవరకొండ నియోజకవర్గం ప్రజలు వేలాది సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము అయ్యప్ప స్వామివారి యొక్క కృపకు పాత్రులు కాగలరని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించగలరు అనిఅన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి సోమ నరేందర్, గోపర్ల శ్రీను చిలుకూరు భద్రయ్య,బెల్లిదేశ్రీనివాస్, కుంభం శ్రీనివాస్ గౌడ్ నారాయణ దాసు చండీశ్వర్ జల్దా భాస్కర్, నేనావత్ పాండు, కర్నాటి మణిదీప్ తదితర అయ్యప్ప గురుస్వాములు పాల్గొన్నారు

# పుస్తే మట్టెలు..అందజేత



ప్రజాగొంతుక న్యూస్ (పాపన్నపేట):

కొత్తపల్లి గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన సాదు రమేష్ కూతురు వివాహానికి గ్రామ ప్రజల ఆశీర్వాదంతో కుమ్మరి పద్మ జగన్నాథం శనివారం వారికి పుస్తె మట్టెలు అందజేశారు.ఈసందర్భంగా జగన్నాథం మాట్లాడుతూ..ప్రజా సేవ చేయడం సంతృప్తిని ఇస్తుందని,నాకు మనోధైర్యమని,ప్రజా సేవే నా లక్ష్యం అని సంపాదించిన దాంట్లో కొంత సమాజ సేవకు వినియోగించడం సంతోషంగా ఉందన్నారు.పేదరికం నుండి నేను నేర్చుకున్న ప్రతి పాఠం నాలో మానవత్వాన్ని పెంపొందించిందని అన్నారు.ఎంత సంపాదిస్తే ఏముంది మన అనుకున్న వారికి సహాయం చేయలేనపుడు ఆ సంపాదన వ్యర్థమని మంచితనమే మనల్ని రక్షిస్తుందన్నారు.కాగా పుస్తే మట్టెలు అందజేసినందుకు గాను కుటుంబ సభ్యులు,బంధువులు కృతజ్ఞతలతో హర్షం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో ఏడుపాయల మాజీ డైరెక్టర్ మనోహర్,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దుర్గదాస్,మాజీ వార్డ్ మెంబర్లు సోమశేఖర్,శేఖర్,రాజు,బీఆర్ ఎస్ నాయకులు భూమేష్,రైతు వేదిక మాజీ డైరెక్టర్ యాదగిరి,ఎల్లప్ప,కృష్ణ,రాములు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ విద్యార్థినిల భద్రత, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి,



డిఇఓ రమేష్ కుమార్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :-

తిమ్మాజిపేట, బిజినపల్లి మండల కేంద్రాల్లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలనునాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న భోజనం, వంట సరుకులు, కూరగాయలు తనిఖీ చేసి శుచి, శుభ్రత తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆయన సూచించారు. పాఠశాల పరిసరాలు, వంట గది, స్టోర్ రూమ్, తరగతి గదుల్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం డిఇఓ మాట్లాడుతూ పాఠశాల పరిసరాలతో పాటు విద్యార్థులు నిద్రించే గదులు, టాయిలెట్లు, వంటశాలల్లో పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యమివ్వాలని సూచించారు. విద్యార్థులకు వడ్డించే ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, శుద్ధి చేసిన నీటిని అందించాలని సూచించారు.పదో తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు.ఇటీవలే ప్రభుత్వం నుండి వచ్చిన బ్లాంకెట్లను విద్యార్థులకు అందజేశారు. డిఇఓ వెంట కేజీబీవీల పర్యవేక్షణ అధికారిని శోభారాణి, బిజినపల్లి తాహసిల్దార్ రాములు, కేజీబీవీ ప్రత్యేక అధికారులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా వనదుర్గమ్మ పల్లకీ సేవా



ప్రజాగొంతుక న్యూస్ (పాపన్నపేట) :

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం.శనివారం పౌర్ణమి పురస్కరించుకుని పల్లకీ సేవా ఘనంగా నిర్వహించారు.ఆలయ రాజగోపురం,శివాలయం ముందు నుండి ఈ పల్లకీ సేవా కన్నుల పండుగగా సాగింది.అర్చకులు శంకర్ శర్మ,పార్థివ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ ప్రాంగణం భక్తుల దుర్గమ్మ నామస్మరణతో మారు మోగింది.ఇందులో భాగంగా ఆలయ ఈఓ చంద్రశేఖర్,సిబ్బంది సూర్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 17న గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యల పరిష్కారం కై చలో హైదరాబాద్ కు తరలి రండి

సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు  ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘనపూర్/ ప్రతినిధి






స్టేషన్ ఘనపూర్ :తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) స్టేషన్ ఘనపూర్ గ్రామపంచాయతీ కార్మికుల సమావేశం జరిగింది సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు గత నాలుగు నుండి ఆరు నెలల వరకు రాష్ట్రవ్యాప్తంగా మరికొన్ని జిల్లాలో పది నెలల వరకు వేతనాలు లేకుండా పస్తులుండి పనులు చేస్తున్నారని అప్పుల పాలవుతున్నారని ఈ ప్రభుత్వంకు వేతనాల బకాయిలపై రాష్ట్ర వ్యాప్తంగా అనేకమార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని రాష్ట్రంలో ఇప్పటివరకు మల్టీపర్పస్ వర్కర్ విధానం వల్ల పంచాయతీ కార్మికులు ట్రాక్టర్ నడుపుతూ కరెంటు పనులు చేస్తూ 186 మంది చనిపోయారని వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం గాని ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సహాయానికి నోచుకోకుండా దిక్కులేకుండ చనిపోయిన కుటుంబాలు వీధిన పడ్డాయని పంచాయితీ ఉద్యోగ కార్మికులు గ్రామాలలో పారిశుధ్యం,మంచినీటి సరఫరా, విద్యుత్ సరఫరా చేస్తూ డెంగ్యూ మలేరియా కరోనా వంటి విపత్కర పరిస్థితిలో కూడా ప్రతినిత్యం ఉదయం నుంచి సాయంత్రం వరకు పనులు చేస్తున్నారని 40 సంవత్సరాలుగా వివిధ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేసిన ప్రభుత్వమే లేదని పాలకులు వస్తున్నారు పోతున్నారు తప్ప కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని ప్రభుత్వపాలకులు పంచాయితీ సిబ్బంది పట్ల వివక్షత చూపుతున్నారని కార్మికులు గ్రామాలలో ప్రజల ఆరోగ్యాల సౌకర్యాల కోసం పనిచేస్తున్నారు గత ప్రభుత్వం తీసుకొచ్చిన మల్టీపర్పస్ వర్కర్ విధానం జీవో నెంబర్ 51 ద్వారా పడుతున్న ఇబ్బందులపై గత అసెంబ్లీలో 21 మంది ఎమ్మెల్యేలు మాట్లాడిన ఏ ప్రభుత్వం కూడా పట్టించుకోలేదని గత ప్రభుత్వ విధానాలని ఈ ప్రభుత్వం కొనసాగిస్తున్నదని ప్రజలలో మార్పు కావాలని కోరుతున్నది కానీ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ఈ రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని  గ్రామపంచాయతీ కార్మికులకు కట్టు బానిసలుగా చేసే మెడకు ఉరితాడుగా ఉన్న మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని 51 జీవో సవరించాలని రాష్ట్రములో బకాయిపడిన వేతనాలను చెల్లిస్తూ ప్రత్యేక గ్రాంట్ ను కేటాయించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కారోబార్ బిల్ కలెక్టర్ లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని ఇన్సూరెన్స్ సౌకర్యం 10 లక్షల వరకు కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించాలని పీఎఫ్, ఈఎస్ఐ తదిత సౌకర్యాలను కల్పించాలని గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ ఈ నెల 17న చలో హైదరాబాద్ కార్యక్రమం ఇందిరా పార్కులో నిర్వహిస్తున్నామని రాష్ట్రంలోని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు కారోబార్, బిల్ కలెక్టర్లు,  స్లీపర్లు, పంప్ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్స్, అటెండర్లు తదితరులందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా కోరుతున్నాం కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కోడేపాక యాకయ్య లిగ్రామపంచాయతీ యూనియన్ మండల నాయకులు బోసురాజు, కుంభం రాజు, చింత వినయ్, సింగపురం అనిల్, సింగపురం ధర్మరాజు, సింగపురం బ్రహ్మం, సింగపురం సారయ్య, సింగపురం స్వరూప, మేడ కోమల, సింగపురం స్వరూప, సింగపురం లక్ష్మి, సింగపురం కొమరమ్మ తదితరులు పాల్గొన్నారు

# పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు ..... రాష్ట ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు

## ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి మంద అశోక్







విద్యార్థులకు, తల్లిదండ్రులకు నమ్మకం కలిగించేలా చర్యలు40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలను ప్రజా ప్రభుత్వం పెంపు5 వేల కోట్లతో యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల నిర్మాణంగురుకులాలకు సంబంధించిన బిల్లుల చెల్లింపుబోనకల్ మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఉప ముఖ్యమంత్రిరాష్ట్రంలో పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేలా ప్రజా ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు.శనివారం ఉప ముఖ్యమంత్రి, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తో కలిసి మధిర నియోజకవర్గం బోనకల్ లోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల బాలుర పాఠశాలలో కామన్ డైట్ మెనూ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బ్యాండ్ మేళాలు, వాయిద్యాలు వాయిస్తూ జిల్లా అధికారులు, గురుకుల పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పూలు జల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు.ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా రూపొందించిన కొత్త డైట్ మెనూను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. కామన్ డైట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్ని డిప్యూటీ సీఎం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు, తల్లిదండ్రుల అభిప్రాయాలను ఉప ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ  మానవ వనరులే రాష్ట్రంలో బలమైన వనరులని, వీరి అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి ఆధారపడి ఉందని అన్నారు.  రేపటి తెలంగాణ భవిష్యత్తు నేటి విద్యార్థులపై ఆధారపడి ఉందని, విద్యార్థులు బలమైన ఆహారం తీసుకుంటూ ఆరోగ్యవంతంగా ఎదిగే దిశగా ప్రజా ప్రభుత్వం ఆలోచించి చర్యలు తీసుకున్నదని అన్నారు.ప్రపంచంతో పోటీపడే విద్యార్థులను తయారు చేసేందుకు  ప్రజా ప్రభుత్వం దృఢ నిశ్చయంతో అడుగులు వేస్తుందని, మంచి పౌష్టికాహారం తీసుకుంటేనే పిల్లల దేహ దారుఢ్యం, మేదస్సు ఎదుగుదల నమోదు అవుతుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ధైర్యం చేసి డైట్ చార్జీలను గణనీయంగా పెంచి, నూతన డైట్ ప్రవేశ పెట్టామని అన్నారు. ప్రభుత్వం తమ కోసం ఉందనే నమ్మకం చదివే పిల్లలకు, తల్లిదండ్రులకు కలగాలని ఉద్దేశంతో కామన్ డైట్ లంచ్ కార్యక్రమం చేపట్టామన్నారు ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. పిల్లలు బాగా చదువుకొని విజయం సాధించాలని, విద్యార్థులు విజయం సాధిస్తే ప్రభుత్వం చాలా సంతోష పడుతుందని అన్నారు.  పిల్లలకు అందించే పౌష్టికాహారం, పాఠశాలల్లో ఉన్న మౌళిక వసతులు అంశంలో గత పది సంవత్సరాలలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని అన్నారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా డైట్ చార్జీలు పెరగకపోవడం వల్ల  విద్యార్థులకు పౌష్టికాహారం అందించలేక ఉపాధ్యాయులు చాలా కష్టాలు పడ్డారని, వీటిని గమనించిన ప్రజా ప్రభుత్వం కమిటీ వేసి పెరిగిన ధరలకు అనుగుణంగా 15 రోజులలో నివేదిక తప్పించుకొని 40 శాతం డైట్ చార్జీలు పెంచామని తెలిపారు. డైట్  చార్జీలను 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 నుంచి1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 నుంచి 1540 రూపాయలకు, ఇంటర్  నుంచి  పీజీ విద్యార్థులకు 1500 నుంచి 2100 రూపాయలకు ప్రజా ప్రభుత్వం పెంచిందని, అదేవిధంగా కాస్మోటిక్ చార్జీలను బాలికలకు  7వ తరగతి వరకు 55 నుంచి 175  రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలికలకు 75 నుంచి  275 రూపాయలకు, బాలురు 7వ తరగతి  వరకు 62 నుంచి 150  రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలురు 62 నుంచి  200 రూపాయలకు పెంచినట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజా ప్రభుత్వం పెంచిన డైట్, కాస్మోటిక్ చార్జీలు రాష్ట్రంలోని 8 లక్షల మంది విద్యార్థులకు ఉపయోగపడతాయని, దీనివల్ల ప్రభుత్వానికి అదనపు భారం పడుతుందని, ఖజానాపై భారం పడిన పిల్లల భవిష్యత్తు కోసం భరిస్తున్నామని, వైద్యులతో సంప్రదించి పిల్లల ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరమైన పోషకాలు అందించేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. విద్యార్థులకు ప్రపంచ స్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు  5 వేల కోట్లతో  యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను నిర్మిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం లో పిల్లలకు కల్పించే సౌకర్యాలు తల్లి దండ్రులకు తెలియాలనే ఉద్దేశంతో ఈ రోజు  వారిని ఆహ్వానిస్తున్నామని అన్నారు. ప్రతి పేదవాడికి సమీకృత గురుకులాల్లో అడ్మిషన్స్ దొరికే వరకు అవసరమైన పాఠశాలల నిర్మాణం చేస్తామని అన్నారు.  బోనకల్ మండలం లక్ష్మీపురం వద్ద యంగ్ ఇండియా సమీకృత విద్యాలయ నిర్మాణానికి భూమి పూజ చేశామని, త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి నెలల తరబడి గురుకులాల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని వీటిని పరిశీలించి పూర్తి స్థాయిలో క్లియర్ చేశామని అన్నారు. గురుకులాలకు వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టామని, ఇకపై నాణ్యతతో కూడిన వస్తువులు మాత్రమే సరఫరా చేయాలని, ఎక్కడ నాణ్యత లోపించిన ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకుంటా మని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పాఠశాలలో పరిశుభ్రతకు ఎక్కడ లోటు లేకుండా అధ్యాపకులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలను ఎంత జాగ్రత్తగా చూసుకుంటారో, అధ్యాపకులు అంతే జాగ్రత్తగా చూసు కోవాలని, మన గురుకులాల్లో చదివే పిల్లల పట్ల మనం బాధ్యతతో ఉండాలని  ఉపాధ్యాయులు పిల్లలచే పూజింపబడాలని కోరుకుంటున్నట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు.అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు మహిళా సంఘాలచే కల్పించామని, గతంలో నిర్లక్ష్యం వహించిన డీఎస్సీని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చేపట్టి 11 వేల మంది టీచర్లను భర్తీ చేశామని, త్వరలో మరో 6000 టీచర్ల భర్తీకి చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సీఎం అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలోనే 55 వేలకు పైగా నిరుద్యోగులకు నియామక పత్రాలు అందించామని, ప్రభుత్వంలో ఉన్న ఖాళీల భర్తీకి జాబ్ క్యాలెండర్ ప్రకటించామని,  స్వయం ఉపాధి ద్వారా మిగిలిన యువకులకు ఉపాధి కల్పించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా 40 శాతం డైట్ చార్జీలను పెంచడం ద్వారా రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందుతుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా నడిచే కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, ఆశ్రమ పాఠశాలలు మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ గురుకులాలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలు అమలు అవుతాయని అన్నారు. అంతకు ముందు కార్యక్రమంలో గురుకులంలో 10వ తరగతి చదువుతున్న గిరీష్ అనే విద్యార్థి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పిల్లల ఆరోగ్య చెక్ అప్, పౌష్టికాహారం అందేది కాదని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పిల్లలకు మంచి ఆహారం అందుతుందని రెగ్యులర్ గా హెల్త్ చెకప్ జరుగుతున్నాయని అన్నారు.  డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచడం వల్ల విద్యార్థులకు చాలా మేలు జరుగుతుందని, ఇందుకు గాను ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి, బీసీ సంక్షేమ శాఖ మంత్రికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు విద్యార్థి తెలిపారు. గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదివే లోకేష్, జగదీష్ విద్యార్థుల తండ్రి నరేష్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలతో పోలిస్తే ఈ సంవత్సరం పిల్లలు చాలా ఆనందంగా ఉన్నారని, పాఠశాలలో డైట్ చార్జీలతో పాటు సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయని, తన ఇద్దరు పిల్లలు గతంలో చాలా ఇబ్బందులు పడ్డారని, ప్రస్తుతం చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. బోనకల్ మండలం లోని విద్యార్థుల పట్ల ప్రత్యేకంగా డిప్యూటీ ముఖ్యమంత్రి చల్లని చూపు ఉంటుందని అన్నారు. గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదివే గిరిష్ తల్లి  మాట్లాడుతూ  గతంలో తన కుమారుడు ఇక్కడ చదివేందుకు నిరాకరించాడని, డార్మెంటరీ, ఫుడ్ బాగా ఉండేవి కాదని, ఇక్కడి ప్రిన్సిపల్  తన పిల్లలుగా భావించి బాగా శ్రద్ధ వహించారని,ప్రస్తుత ప్రభుత్వ హయాంలో పిల్లలకు సౌకర్యాలు బాగా ఉన్నాయని తెలిపారు. గురుకులాల్లో పదవ తరగతి తర్వాత ఇంటర్ విద్య మాత్రమే ఉంటుందని, డిప్లోమా వంటి కోర్సులు కూడా ఉండాలని ఆమె ఉప ముఖ్యమంత్రిని కోరారు.అనంతరం విద్యార్థులతో, విద్యార్థుల తల్లిదండ్రులలో కలిసి ఉప ముఖ్యమంత్రి భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ నరసింహా రావు, ఆర్.సి.ఓ., ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్నిఉన్నతస్థాయికి తీసుకురావడానికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

నూతన అంబులెన్స్ మరియు నూతన డైట్ మెనూ చార్ట్ ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

ప్రజా గొంతుక డిసెంబర్ 14 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి







అశ్వారావుపేట మండలం వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన 108 వాహనాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.అనంతరం అశ్వారావుపేట మండల కేంద్రంలోని ముస్లిం మైనారిటీ బాలికల పాఠశాల మరియు సున్నం బట్టి గిరిజన ఆశ్రమ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ హాస్టల్లు,రెసిడెన్షియల్ పాఠశాలలలో నూతనంగా డైట్ మెనూ కాస్మోటిక్ చార్జీలు పెంచినందువలన హాస్టలను సందర్శించి.ఎమ్మెల్యే జారె ఆదినారాయణ.ఐటీడీఏ పీవో బి రాహుల్.చేతుల మీదుగా నూతన మెనూ చార్ట్ ని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ.మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూలన మార్పులు తీసుకురావడానికి ఎంతో కృషి చేస్తుందని నాణ్యమైన విద్యా బోధన పరిశుభ్రమైన ఆహారం అందించడానికి నూతన విధానాలను తీసుకొస్తుందని విద్య పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తు విద్యారంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకురావడానికి కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే పాఠశాలలు హాస్టళ్లకు నిత్యవసర వస్తువులు అందించే కాంట్రాక్టర్లు నాణ్యమైన సరుకులు అందించాలన్నారు.ప్రతిరోజు అధికారుల పర్యవేక్షణ చేస్తూ విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో పలుశాఖ ల అధికారులు,ఉపాధ్యాయులు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల దుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే



ప్రజాగొంతుకన్యూస్ (పాపన్నపేట)

మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గా భవాని మాతను శనివారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అమ్మవారిని దర్శించుకున్నారు.మాతకు శంకర్ శర్మ ప్రత్యేక పూజలు చేశారు.ఈసందర్భంగా ఆలయ ఈఓ చంద్రశేఖర్,కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,నరేందర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు భరత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# మా ప్రభుత్వం వసతి గృహాల్లో నాణ్యమైన భోజన అందిస్తున్నాం.

కాంగ్రెస్ ప్రభుత్వం మరియు గురుకుల పాఠశాలలో



నాణ్యతమైన భోజనం అందిస్తున్నామని వనపర్తి జిల్లా ఆర్టిఐ చైర్మన్ కొంటి రమేష్ అన్నారు. కలుషిత భోజనం పెడుతున్నరనే విపక్షాల విమర్శలకు చెక్ పెట్టేందుకు రెడీ అయింది కాంగ్రెస్ ప్రభుత్వం శనివారం మండలంలోని వసతి గృహాలు గురుకుల పాఠశాలలో మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హాస్టల్ లో నాణ్యమైన హాస్టల్లో నాణ్యమైన ఆహారాన్ని ఆహారం మెరుగైన విద్యా బోధనకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు ఎస్సి, బిసి బాలబాలికల హాస్టలను సందర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. జిల్లా నాయకులు మండల నాయకులు, విద్యార్థులతో పాటు భోజనం చేయడం జరిగింది పెంచిన డైట్ చార్జీలు నేటి నుంచి అమలు చేశామని రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ హాస్టల్లో దాదాపు 8 లక్షల మంది విద్యార్థులు చదువుతుండగా డైట్ కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం ఇవ్వాలనే పెంచిందన్నారు. దీంతో 10 ఏళ్ల తర్వాత డైట్ చార్జీలు 40% 16 ఏళ్ల తర్వాత కాస్మోటిక్ చార్జీలు 200 కు డైట్ కాస్ట్ ఛార్జ్ పెంపును సైతం నేటి నుంచి అమలు చేయడం జరుగుతుందని కామన్ డైట్ మెనూ, యూనిఫామ్, ప్రొసీజర్, స్టాండర్డేషన్ ఆఫ్ స్టోరేజ్ కిచెన్ డైనింగ్ ఏరియా మెయింటెనెన్స్ కోసం విస్తృత ప్రచారాన్ని నిర్వహించలని చూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎం.పి,డి.ఓ శంకర్ నాయక్ , గోపాల్ పెట్ రేవల్లి ఉమ్మడి మండల ఇంచార్జ్ సత్య శీలారెడ్డి, గోపాల్ పెట్ టౌన్ అధ్యక్షుడు శివన్న, జిల్లా ఎస్సి సెల్ ప్రెసిడెంట్ కొంకి వెంకటేష్, ఉపాధ్యక్షుడు మంగ దొడ్డి నాగ శేషు యాదవ్, మాజీ ఎంపిటిసి మేస్త్రి బాలయ్య, కేతపల్లి వెంకటయ్య, కొంకలి మల్లేష్, కొంకలి కృష్ణయ్య, ఉప్పరి యాదగిరి, ధన్వాడ నాగరాజు, గంట వెంకట్ రెడ్డి, కవెల రాములు, బైండ్ల భాస్కర్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి



ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘనపూర్/ ప్రతినిధి

కరుణాపురంలోని క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరంలో సంగాల పాల్సన్ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రీ క్రిస్మస్ వేడుకలలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు...

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు. సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదాలుతెలిపిన మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు . డియంఎఫ్ టి నిధుల ద్వారా మొత్తం అంచనావ విలువ రూ॥౹159.20 లక్షలు సుల్తానాబాద్ పురపాలక సంఘం 1,2,3,4,5 వ వార్డులో పరిధిలో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ కు విచ్చేసిన ఎమ్మెల్యే కు మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.అనంతరం డియంఎఫ్ టి నిధుల ద్వారా మొత్తం అంచనావ విలువ రూ. 168.20 లక్షలుపనులు : 1. వార్డు నెం: 04 లోని పోలీస్ స్టేషన్ నుండి పాత జెండా జంక్షన్ వరకుబి.టి. %ఽ% సి.సి రోడ్ నిర్మాణం చేపట్టుటకు, వార్డు నెం: 05 లోని అజార్ డాక్టర్ ఇంటి నుండి బర్కం రాజు ఇంటి నచరకు బి.టి. %ఽ% సి.సి రోడ్ నిర్మాణం చేపట్టుటకు, వార్డు నెం: 04 లోని పోలీస్ స్టేషన్ నుండి పాత జెండా జంక్షన్ వరకు సిసి. డైయిన్ నిర్మాణం చేపట్టుటకు, వార్డు నెం: 05 లోని అజార్ డాక్టర్ ఇంటి నుండి హనుమాన్ టెంపుల్ వరకు సి.సి. రోడ్ నిర్మాణం చేపట్టుటకు,వార్డు నెం: 05 లోని గర్గే శ్రీనివాస్ ఇంటి నుండి బర్కం రాజు ఇంటి వరకు సి.సి. డైయిన్ నిర్మాణం చేపట్టుటకు, వార్డు నెం . 2,3,4 లోని పాత జెండా జంక్షన్ నుండి ప్రస్తుతం ఉన్న ప్రస్తుతం ఉన్న డ్రెయిన్ (ఊర చెరువు) వరకు సిసి డ్రైయిన్ నిర్మాణం చేపట్టుటకు శంఖుస్థాపన నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే , మున్సిపల్ చైర్ పర్సన్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బిరుదు సమత కృష్ణ ,3 కౌన్సిలర్ నిషాత్ కాతున్ రఫీక్ , దున్నపోతుల రాజయ్య ,పరుపెల్లి ఘనేశ్వరి-గుంపత,పట్టణ అధ్యక్షులు అబ్బయ్య గౌడ్, సీనియర్ నాయకులు సాయిరి మహేందర్,లంబు రవి, కుమార్ కిషోర్, నాయకులు, ఆయా వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ కి పరామర్శ...

**పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**



ప్రజాగొంతుకబచ్చన్నపేట మండలంబచన్నపేట మండల మాజీ ఎంపీపీ అరుగొండ పర్శరాములు సతీమణి ఆరుగొండ జ్యోతి మృతి చెందడంతో జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి చరవాణిలో మాట్లాడి ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకన్న ,సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ లు మాజీఎంపీపీ అరుగొండ పర్శరాములు సతీమణి ఆరుగొండ జ్యోతి పార్థవ దేహానికి పూలమాలవేసినివాళులర్పించారు. వారిని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జ్ క్రాంతి, జ్యోతి భాస్కర్, దాచేపల్లి నర్సింగరావు ,గుర్రపు బాలరాజు, దేవరకొండ రమేష్, యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్న టీజేప జిల్లా కార్యవర్గ సభ్యులు



ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మున్సిపల్ పరిధిలోని శ్రీ ఫణిగిరి రామస్వామి గట్టు వద్ద టీజేఏ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ పత్రిక సూర్యాపేట జిల్లా బ్యూరో బయ్యారపు రవీంద్ర నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి శనివారం టీజేఏ సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. గృహప్రవేశ కార్యక్రమానికి హాజరు కావడం తమకెంతో సంతోషంగా ఉందని రవీంద్ర కుటుంబ సభ్యులకు నూతన గృహ ప్రవేశ వేడుక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు నందిగామ నాగేందర్ కొల్లోజు నాగేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు

# జన్మదిన శుభాకాంక్షలు సృజన్ తేజ్




ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నియోజకవర్గం రిపోర్టర్ పుట్టినరోజు సందర్భంగా.... ప్రతి ఒక్కరూ శుభాకాంక్షలు తెలియజేయాలని కోరుకుంటూ.... ప్రజాగొంతుక రిపోర్టర్ మహేశ్వరం నియోజకవర్గం చిక్కిరి.శ్రీకాంత్

ముఖ్యంగా గత నాలుగు సంవత్సరాల నుంచి ప్రజా గొంతుక సీఈఓ చింతల.మధు కృష్ణ గారు నన్ను ప్రోత్సహిస్తూ.... ప్రజలలో ఇంత ఆదరణ నాకు కలగజేసినందుకు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అలాగే నా చిన్న కొడుకుకి మీ ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను....